Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:11 | బుధవారం | మే 14, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.14 | Issue No. 11 | Wednesday 14 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## గొంతెత్తి ముత్తుకొంటోంది ప్రజాభూమి..

# పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయని..



విస్తరిస్తున్న మాఫీయా గాళ్ల రాజ్యం
సిండికేట్ ల కోసం సిగపట్లు పడుతున్నా...
కంకిపాడు జోలికి పోతే కర్రలతో దాడులు చేస్తున్నా...
జయంతి లో మరో పుష్ప-3 సినిమా మించిపోతున్నా..
లింగాల లో లారీల మోత వినిపిస్తున్నా...
తిరువూరు నుంచి యథేచ్ఛగా తరలిపోతున్నా ..
బియ్యం డబ్బుల గోలతో ఓనిండు ప్రాణం బలి కాగా...

నాడు వైసీపీ నేడు కూటమి నేతల అండదండలు ఉన్నాయంటూ...
ఒకరి గుట్టును ఒకరు రట్టు చేసుకుంటూ...
ఏ లారీ ఎటుపోతుందో లొకేషన్ తో సహా షేర్ చేస్తూ...
లారీలు పట్టించారని తన్నుకు చచ్చినా..
తిరువూరు డాన్ కు జయంతి పుష్ప డీ అంటే ఢీ అంటుంటే...
నకిలీ విలేకర్లతో వెకిలి రాతలు రాయిస్తూ...
రౌడీయిజంకు కూడా వెనుకాడని విదంగా ..

వాస్తవాలు రాస్తుంటే అవాస్తవాలు కూస్తూ...
సరుకు నాకే అమ్మలంటూ భయభ్రాంతులకు గురిచేస్తుంటే
నిస్తేజం లో నిఘా వ్యవస్థ.ఉంటుంటే...
నిజాలు తెలిసినా చేతులకు తడిఅవ్వుతుండటం తో ..ఎం మాఫీయా మామూళ్ల కోసం మానవత్వమే మరిచిపో తుంటే...
విజిలెన్స్ అధికారులకు ఇవన్నీ తెలియనివా అంటుంటే...
ఎండియు వాహనాలే యథేచ్ఛగా సరుకు పంపిణీలో ఉంటుంటే...
రేషన్ డీలర్లే రాత్రిపూట అక్రమ రవాణా కు ఆజ్యం పోస్తుంటే...
పోలీసులుకు పూర్తి సమాచారం ఉన్నా కూడా...
సివిల్ సప్లై అధికారులు చోద్యం చూస్తుంటే..
ప్రభుత్వాలు మారినా మారని పేదవాడి బ్రతుకులు ...

(రామమోహన్ రెడ్డి)

లచ్చులో లచ్చన్నా...ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేఎయ్..."అరె రరె లచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నా ఏయ్..."అన్నట్లు గా ఉంది ఈ రాష్ట్రంలో ని పేద ప్రజల బ్రతుకులు...పేదవాడి నోటికాడి కూడును దూరం చేస్తున్న రేషన్ మాఫీయా

మిగతా 2లో

## భారత్ మాతా కీ జై నినాదం కాదు.. సైనికులు చేసే ప్రతిజ్ఞ : మోదీ



న్యూఢిల్లీ: భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగి రాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కార ణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినబడుతున్నాయని మోదీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోదీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడ కూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోదీ అన్నారు. పాక్ సైన్యా నికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు.ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థ్యం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోదీ వెల్లడించారు.అంతకుముందు ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

## లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల



2

-30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయండి
-ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం
-సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్
-అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
-ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్ టిజిఎస్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

# గుంటూరు కారం మహా ఘాటు గురూ..?



Complaint I.D -21718 , intimated to the concerned department

- సూర్యుడి కిరణాలు ఆ నిర్మాణం పై బాగానే ఉన్నాయి..

-నేతాజీ మాటలు నీతి మాటలకే పరిమితం...
-వారానికి ఎన్నిరోజులో...
-స్లాబ్ వేసింది నాలుగు రోజులు...
-నోటీసు మాత్రం జనవరిలో ఇచ్చారు..
-ఈ నెల13వతేది పిర్యాదు ఇస్తే

-జనవరిలోనే నోటీసులు ఇచ్చారు..
-ఇదంతా మహామాయనా...మున్సిపాలిటీ చట్టమా...
-అక్రమాలకు అడ్డాగా పట్టణ ప్లానింగ్ శాఖ...
-ఇంకెప్పుడు మారేది వీరి తీరు...

-వీరి అవినీతి కి అడ్డు అదుపూ ఉండదా...
-శివాలయంవీధి బిల్డింగ్ సిత్రాలే వేరయా ..

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గు లేని సమాజాన్ని "అగ్గి తోడు కదుగు ఈ సమాజ జీవచ్ఛాన్ని"మారదు లోకం.."అని సిరివెన్నెల సీతారామశాస్త్రి చెప్పిన



విధంగా అవినీతి ,నయవంచన, అక్రమం,ఉద్యోగం లో నిర్లక్ష్యం, పారదర్శకత లేని విధానం, విధానపరమైన నిర్ణయాలు, లోపభూయిష్టంగా ఉంటూ అవినీతి కంపులో మునిగిపోయిన

మిగతా 2లో

ప్రజాభూమి

### పలాస మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాభూమి పలాస:దేశవ్యాప్తంగా మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఐయూఎఫ్ ఏ ఐ సి సి టి యు నాయకులు పిలుపునిచ్చారు మంగళవారం పలాస సిఐటియు కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోర్లతో కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టుతుందని అన్నారు లేబర్ కార్డులు రద్దుకు ఉద్యమం చేయాలని కోరారు.

### 10 సంవత్సరాల జైలు శిక్ష

ప్రజాభూమి పలాస:పలాస జి ఆర్ పి స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరం ఒడిస్సా కి చెందిన అనంతసాగర్ రుణకుండింగులు పోలీసులకు దొరిన విషయం తెలిసింది ముద్దాయిలను సోమవారం శ్రీకాకుళం జిల్లా కోర్టు జి ఆర్ పి ఎస్సై షరీఫ్ ప్రవేశపెట్టారు నేరం రుజువు కావడంతో ముద్దా యిలకు జిల్లా ఫస్ట్ ఎడిషనల్ కోర్టు జడ్జ్ పి భాస్కరరావు పది సంవత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించడం అయినది.

# సంపాదకీయం

## నీ పాటలే పరమపదానికి బాటలు!



తెలుగు పదానికి జన్మదినం జానపదానికి జ్ఞానపథం.. అన్నమయ్య కీర్తనలతోనే నిత్యం ప్రతిధ్వనించు విష్ణుపథం..! ఒకటా..రెండా..ముప్పై రెండు వేల సంకీర్తనలు.. శ్రీనివాసుని ప్రాంగణంలో నేఅ పదకవితా పితామహుని నర్తనలు.. నీకైనా..నాకైనా తిరుమలగిరులను అల్లంత దూరాన దర్శించగనే గుర్తొచ్చే పాట అదివో అల్లదివో శ్రీహరివాసము..పదివేల శేషుల పడగల మయము... అన్నమయ్య కీర్తనలతోనే వేంకటపతి వశము..ఆలపించినంతనేఒడలు పరవశము..!తిరుమల గిరులలో ప్రతి చెట్టు.. మహారుషుల ప్రతిరూపాలటఅక్కడ ఎల్లెడలాకనిపించేది అన్నమయ్య ఉనికే..వినిపించేది అన్నమయ్య పాటే..!తాళ్ళపాక వారి కీర్తనతోనేతిరుమల ప్రవేశం...అలిపిరిలో మొదటి మెట్టు అధిరోహం..అన్నమయ్య పాట ..శేషాద్రి..నీలాద్రి..గరుడాద్రి..అంజనాద్రి..వృషభాద్రి..నారాయణాద్రి..కడపటిగా వెంకటాద్రి..ఒక్కో కొండా ఎక్కుతూఆ కడపరాయుడి కీర్తనలతోనే టరాయునిస్తుతి..ప్రస్తుతి..సన్నుతి..అంతిమంగా ఆదుకొమ్మనే విన్నుతి..మానవ జీవితానికి పరిణితి!తెలిసీ తెలియని వయసులోనే తెలియకుండా మనమంతా వినలేదా అమ్మ పాడుతుంటేఅన్నమయ్య పాట..చందమామ రావే..జాబిల్లి రావే..జీవితాన ఏదో ఒక దశలోవచ్చే ఆలోచన ఆ కీర్తనఅలల చంచలమైన ఆత్మలందుండ నీ అలవాటు చేసెనీ ఉయ్యాల..పలుమారు ఉచ్వాసపవన మందుండ నీ భావంబు తెలిపెనీ ఉయ్యాల..అన్నమయ్య కీర్తన నీ రుజువర్తన..నీ బ్రతుకున ఆలన..నీ కష్టాన లాలన..నీ భక్తి భావన..మొత్తంగా నీ జీవితానికేఆలంబన..!కొండంత దేవుని కొండంత భక్తితో కొలవలేకపోయినటులముప్పై రెండు వేల కీర్తనలపదకవితాపితామహునిజయంతి సందర్భంగాచంద్రునికి నూలుపోగులాఓ చిరు అక్షరమాల!

-ఎలిశెట్టి సురేష్ కుమార్
9948546286

## మన సామెతలు.. పాకిస్తాన్ పోకడలు..!



అనువు గాని చోట అధికులమన రాదు..చేతులు కాలాకఅమెరికా కాళ్ళు పట్టుకున్నట్టు..ఆలూ లేదు..చూలూ లేదు..కొడుకు పేరు POK అంట..ఇంట్లో ఈగల మోత..బయట బాంబుల వాత..ఇంట గెలిచి రచ్చ గెలువు..(ఎక్కడా లేదు గెలుపు..అనవసర బలుపు..ఉన్నది వాపు..వీపుపై కురుపు..తీరింది సలుపు..!)(శాంతి యత్నాలు..)చెవిటోడి ముందు శంఖం ఊదినట్టు..కుక్కకాటుకు చెప్పుదెబ్బ..పెహల్గాన్ కాటుకుసిందూర్ దెబ్బ..!మన సిందూర్పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమే అయినా కీలెరిగి వాత..!ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ..(నిజానికి ఆదీ లేదు..అదీ లేదు)అందని కాశ్మీర్ కోసం అర్రులు చాచుట..అందితే ఆర్మీ క్యాంపు కుళ్ళు..అందకపోతే ట్రంపు కాళ్ళు..బ్రతికుంటే హాలీం తిని బ్రతకొచ్చు..(ఇంత యుద్ధంలో)చైనా ఆయుధాలన్నీ బూడిదలో పోసిన కన్నీరు..మూర్ఖపు జర్దారీ చెబితే వినడు..బాంబులేస్తే ఏడుస్తాడు..చివరగా..పిట్ట పోరు..పిట్ట పోరు..ట్రంప్ తీర్చిందా..

- సురేష్ ఎలిశెట్టి
9948546286

# గొంతెత్తి మొత్తుకొంటోంది ప్రజాభుమి...

మొదటిపేజీ తరువాయి

గాళ్లను అరికట్టాల్సిన అధికారులు ఆమ్యామ్యా లకు అలవాటు పడి ఆకలి అన్నవాడికి అన్యాయం చేస్తూ అవినీతి సొమ్ము కోసం అర్రులు చాచుతూ ఉంటే అన్నామో రామచంద్ర అని ఆకలి కేకలు వినిపించక తప్పని పరిస్థితి. రేషన్ మాఫీయా అనేది ఒక మహమ్మారి లాగా మారి మానవత్వం కూడా మరిచి విచక్షణ లేకుండా విచ్చలవిడిగా దోచుకు తింటుంటే దాడులు చేయాల్సిన అధికారులు దారి దోపిడీ గాళ్లకే దండుగా నిలుస్తున్నారనే వదంతులు వస్తున్నా వాటిని లెక్కచేయక సొమ్ము చేసుకుంటున్న అధికార వ్యవస్థ ను చూడాల్సిన దౌర్భాగ్య స్థితిలో పేదవాడు ఉండాల్సి రావడం ఎంతో సిగ్గుచేటే. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని అనుసంధానంగా ఉన్న ఉమ్మడి కృష్ణా జిల్లాలో రేషన్ మాఫీయా పడగ విప్పి తాండవం చేస్తుంది. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పేదల కడుపు నింపడం కోసం ఉచితం గా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంటే ఆ బియ్యాన్ని కొట్టేయ్యడానికి పందికొక్కులవలె మాఫీయా గాళ్ళు ఒక్కొక్క రుగా తెరమీదికి వచ్చి పేదల బియ్యాన్ని తన్నుకు పోతున్నారు. ఇలా పేదల బియ్యాన్ని చౌకగా కొని ఇతర దేశాలకు అధిక రేట్లకు అమ్ముకుని కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు.

ఇందులోభాగంగా ప్రాంతాల వారిగా తమ అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నా అది సరిపోక ఒకరి ఏరియాలోకి మరొకరి దూరి ఒకరిలో ఒకరు సరిగా లేక తన్నుకు చస్తున్నా సంఘటన చోటుచేసుకుంటూన్నాయి.ముఖ్యంగా తిరువూరు కేంద్రంగా గత ప్రభుత్వం లో ఓమంత్రి అండదండలతో విచ్చలవిడిగా చెలరేగి పోయిన రేషన్ మాఫీయా డాన్ కూటమి ప్రభుత్వం లో కూడా తిరువూరు నుంచే అదే ఆధిపత్యం కొనసాగిస్తూ మెల్లగా ఉమ్మడి కృష్ణా జిల్లా మొత్తం తానే శాసించాలని కుయుక్తులు పన్నగా అది కాస్త బెడిసి కొట్టి నట్లు తెలియ వస్తుంది.అయితే ఈ డాన్ తనకు సరుకు అమ్మిన వారికి సరిగా డబ్బులు ఇవ్వక పోవడంతో ఒక ప్రాంతంలో ముఠా నాయకుడు గా ఉన్న రేషన్ మాఫీయా కు చెందిన ఒక గుండె ఆవేదన తో అలసిపోయి కానరానిలోకాలకు పోగా అప్పులు చెల్లిస్తే కానీ శవాన్ని దహనం చేయనియ్యమనే స్థాయికి వచ్చి నట్లు కూడా సమాచారం అందుతోంది.ఇక గత ప్రభుత్వ హయాంలో నందిగామ వైసీపీ కేడర్ అండదండలతో పుష్ప సినిమా లాగా రేషన్ మాఫీయా ను నడిపిన జయంతి కింగ్ కూటమి ప్రభుత్వం లో కాలం కలిసి రాక తిరువూరు డాన్ రేషన్ లారీలను పట్టించగా తిరిగి జయంతి బియ్యం స్మగ్లర్ లారీలు తిరువూరు డాన్ పట్టించగా ఇరువురు తన్నుకు చచ్చారని వదంతులు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో ఈ మాఫీయా గాళ్ళు బెజవాడలో పాగా వేయడానికి నకిలీ విలేకరులను అడ్డుగా ఉంచుకుని తమ అవినీతి సొమ్మును ఈ నకిలీగాళ్లకు ఇస్తూ వీరి బాగోతం బైట పెట్టె వారిని టార్గెట్ చేసుకుంటూ సిండికేట్ అయ్యేందుకు సర్వప్రయత్నాలు చేస్తున్నా ఆ పాచికలు పారక పోవడం తో ప్రత్యక్ష దాడులకు దిగేందుకు కూడా మాఫీయా గాళ్ళు ముందుకు వస్తున్నారు.

మరి ఇన్ని జరుగుతూనే ఉన్నా నిఘా వ్యవస్థ నిద్ర మత్తులో ఉందా... విజిలెన్స్ అనేది ఉందా లేదా సివిల్ సప్లై అధికారులు చూస్తూ ఉన్నారా అన్నది అర్థం కావడం లేదు.కూటమి ప్రభుత్వం వచ్చిందని పేరుకే తప్ప అంతా కొత్త సీసాలో పాత సారాల పాలన ఉందనే అపవాదు మూటకట్టుకుంటుంది ఈ కూటమి ప్రభుత్వం.ఈ రేషన్ మాఫీయా గాళ్లను తుదముట్టించే వారెవరు అన్నది వేచి చూడక తప్పని పరిస్థితి.

# గుంటూరు కారం మహా ఘాటు గురూ.. ?

మొదటిపేజీ తరువాయి

వ్యవస్థ లతో ప్రజలు ఎప్పుడూ భంగపాటు గురికాక తప్పదు.డబ్బు ఉన్నవాడికే న్యాయం పలుకుబడి ఉన్నోడిదే సామ్రాజ్యం అన్న లోకొత్తర అధర్మం నాటి నుంచి నేటి వరకు విలయతాండవం చేస్తుంది. ఎందుకు ఇలా చెప్పాల్సి వస్తుందని అంటే ప్రజల కష్టాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ కూడా అవినీతి సొమ్ము కోసం అర్రులు చాచుతూ అది అక్రమని తెలిసినా కూడా తమ సంచులు నింపుకుని సక్రమని సాకులు చెప్పే ప్రయత్నం చేయడం చూస్తే సమాజం సిగ్గుతో తలదించుకోక తప్పడం లేదు.బెజవాడ పురపాలక కార్యాలయం లోని పట్టణ ప్రణాళిక విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావనే యదార్ధ దృశ్యాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా కట్టడి చేయలేని కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఉన్నారని చెప్పుకుంటే సిగ్గుతో తలదించుకోవాలి.ఈ గుంటూరు కారం మహా ఘాటు గురూ అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. బెజవాడ ప్రధాన వ్యాపార కేంద్రమైన వన్ టౌన్ ఏరియా శివాలయం వీధి లోని ఈ నిర్మాణం చూసై ఈ అధికారుల అవినీతి అట్లే అర్ధమవుతుంది. ఈ నిర్మాణం వారే అక్రమని అన్ని నోటీసులు ఇస్తారు... ఆ నోటీసులు కూడా జనవరి నెలలో ఇచ్చినట్లు దిద్దుతారు.ఆ నిర్మాణం అక్రమ మా సక్రమమా అని పిర్యాదు ఇస్తే అందుకు బదులుగా నోటీసులు ఇస్తారు.ఇంత లోపాయి కరంగా ప్రబుత్వ యంత్రాంగం పని చేస్తుంటే ప్రజలకి ఏమి న్యాయం జరుగుతుందని ఆశించాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ప్లానింగ్ సెక్రటరీ కనుసన్నల్లోనే బిల్డింగ్ ఇన్స్పెక్టర్ అండదండలతో ఇలా జరుగుతున్నాయని అక్కడ పుకార్లు షికార్లు చేస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారన్నదే ప్రధాన ప్రశ్న గా మిగిలిపోయింది. అక్కడ ఉన్న ఆరుడగుల బుల్లెట్, నేతాజీ మాటలకు చేతలకు పొంతన లేదనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం సున్యమేనా అన్నది వినిపిస్తోంది. గతం తాలూకు అక్రమాలపై ఇప్పటికే లోకాయుక్తకు పిర్యాదు చేయడానికి కొందరు సిద్ధం కాగా ఈ అధికారుల తీరు మారక పోవడం శోచనీయం

# లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని... అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్య మంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరో వైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.మద్యం సరఫరా, అమ్మకాల ట్రాకింగ్ : పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు... ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే... ఆంధ్రప్ర దేశ్‌లో ఎందుకు తక్కువుగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవా రీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం : రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంత మని... దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు. 29 శాతం అధికంగా ఆదాయార్జన లక్ష్యం వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025-26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 2024-25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం : రాష్ట్రంలో కొత్తగా తీసుకువచ్చిన ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. 2024-25లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ.28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84 శాతం ఎక్కువ. అయితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పోల్చుకుంటే ఏపీలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రూ.2,116 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది మొత్తం ఎక్సైజ్ ద్వారా రూ.33,882 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ లేని లోటు పూడ్చు కోవాలి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నుంచే 75 శాతం ఆదాయం వస్తుందని...మనకు అటువంటి అవకాశం లేనందున ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో తీసుకువచ్చిన పాలసీలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆదాయ వనరులు పెంచుకుని తన కాళ్లపై తాను నిలబడాల్సిన అవసరం ఉందని...అప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విరివిగా నిధులు ఖర్చు చేయగలం అని సిఎం అన్నారు. కేంద్ర సాయం, అప్పులు అనేది ప్రాథమిక దశలో నిలబడేందుకు మాత్రమే ఉపయోగపడతాయని.... మంచి పనితీరు ద్వారా ఆయా శాఖల్లో ఆదాయం పెరిగే ప్రణాళికలు అమలు చేయాలని , ఒకటి రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకు న్నంత పురోగతి సాధించలేదని.... ఆయా శాఖల పనితీరు మెరుపడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి: కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటివరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలి, సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ఎక్విప్ మెంట్ ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయండి.ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్ లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించండి. రెవిన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్ తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్ లో వచ్చేలా ఏర్పాట్లు చేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్ లు పంపేలా చూడాలి. ఆర్ టిజిఎస్ కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్ టిజిఎస్ లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను అనుసంధానం చేయండి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్ లో అందించేలా చర్యలు తీసుకోండి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతంటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్ లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్ లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఓ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.**

## అంగరంగ వైభవంగా శ్రీ కుంచుమాంబ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం



ప్రజాభూమి విశాఖపట్నం

గాజువాక నియోజకవర్గం పెద కోరాడలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ కుంచు మాంబ తల్లి అమ్మవారి పండగ మహోత్సవాలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు మాట్లాడుతూ మా పెద్ద కోరాడ గ్రామం చిన్నదైనప్పటికీ గత 30 సంవత్సరాలుగా మా గ్రామ దేవత శ్రీ కుంచుమాంబ తల్లి పండుగ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని. అలాగే ఈరోజు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ, ప్రసాదాల వితరణ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి,చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మి భాయ్ దంపతులు,గంధం శ్రీనివాసు, తిప్పల దేవన్ రెడ్డి, గొందేసి వెంకట రమణరెడ్డి, మంత్రిశంకరనారాయణ,గొందేసి పైడి రాజు, మిత్తన అప్పల రెడ్డి,బస పీర్ రెడ్డి, శీరపువెంకటరావు,శీరపు అప్పారావు, జి ప్రభాకర్, పులి తమ్మి నాయుడు, గొందేసి కనకరావు,ధర్మాల శ్రీనివాస్,బొడ్డ గోవిందా,కోరాడ రమణ, కుప్పిలి వరంప్రసాద్,వీపు అప్పలరాజు, బస గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## సభ్యత్వం కలిగిన వారికి క్రియాశీలక వాలంటీర్ల ద్వారా కార్డులు పంపిణీ చేస్తాం - ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు

**ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వం కిట్లను క్రియా శీలక వాలంటీర్లకు అందజేసిన పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది..**



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది ఐటీ టీమ్ సభ్యులు కొలవ ప్రసాద్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడుకి ఇటీవల నమోదు చేసిన 8884 జనసేన పార్టీ సభ్యత్వ కార్డుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ క్రియాశీలక వాలంటీర్ల ద్వారా కార్డులు పంపిణీ చేస్తామన్నారు. దేశ రాజకీయ పార్టీల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు మా నాయకులు, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటాయని అన్నారు. పవన్ కళ్యాణ్ గారు అన్ని వర్గాల ప్రజలు, మేధావుల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 లక్షల సభ్యత్వాలతో జనసేన పార్టీ సంస్థాగతంగా బలమైన పార్టీగా ఎదిగిందన్నారు.పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వాలు మరిన్ని చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్లు, జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం లోని నల్ల మెటల్ కోసం తవ్విన క్వారీలలో ఏర్పడిన గుంటలు పూడ్చేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక రామదాసు పేట, సుబ్బారావు నగర్ ప్రాంతాలలో మెటల్ కోసం తవ్విన క్వారీలలో ఏర్పడిన గుంటలను పూడ్చే విషయమై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్ ఎమ్ సి, మైన్స్, ఆర్ అండ్ బి తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. నగరం సమీపంలోని , రామదాసు పేట, సుబ్బారావు నగర్ లోని మెటిరియలాజికల్ బెల్టు లో మూడు దశాబ్దాలుగా రోడ్డు మెటల్ క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు. క్వారీ లీజు పొందిన 51 సంస్థలు మెటల్ తవ్విన అనంతరం క్వారీని మట్టితో పూడ్చాలి అనే నిబంధనని పాటించలేదనే విషయం తెలియ వచ్చిందన్నారు. ఈ క్వారీల వల్ల సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వినియోగించే రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ రహదారి మార్గంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. క్వారీ లీజు సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా క్వారీ లని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని లీజు దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, దానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు లైటింగ్, సైన్ బోర్డులు, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని , ప్రజలకి తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్కడ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి సాంకేతిక అంశాల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన లీజు దారుల వివరాలను అన్ని శాఖలకు పంపాలని, రిక్లమేషన్ చార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తదుపరి 22 ఏ కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణ పై కూడా చర్చించారు. రాజేంద్రనగర్, సుబ్బారావు పేట, నెహ్రూ నగర్, బర్మా కాలనీ, బత్తిన నగర్, సంజీవయ్య నగర్, సింహాచల నగర్, రామదాసు పేట, ఆనంద నగర్ లో ఉన్న 22 ఏ భూముల క్రమబద్ధీకరణ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు డి . ఫణి భూషణ్ రెడ్డి, నగర ప్రణాళిక అధికారి జి. కోటయ్య, ఎస్ ఈ ఎమ్.సి.హెచ్. కోటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఎస్ బి వి రెడ్డి, డీపీఆర్వో వై బాలకృష్ణ పాల్గొన్నారు.



## మహనీయుల స్మరణ మరువ కూడదు: ఎమ్ ఏ..షరీఫ్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

దేశ భక్తుడు జ్ఞాని జైల్ సింగ్ అని, అటువంటి మహనీయుల చరిత్రను నేటి యువతరానికి తెలియజేసే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ తీసుకోవడం అభినందనీయం అని ప్రభుత్వ సలహాదారు, శాసన మండలి మాజీ చైర్మన్ యం.ఏ షరీఫ్ అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సేవలు అందించిన సామాజిక సేవాకర్తలకు, పాత్రికేయులకు భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ జాతీయ స్మారక పురస్కారం ( మెమోరియల్ అవార్డు) లను ముఖ్య అతిథిగా విచ్చేసిన షరీఫ్ అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తితో ఉండాల న్నారు. ప్రజా స్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలువ బడుతున్న పత్రికా వ్యవస్థను ఎంతో గొప్పదన్నారు.

దేశం కోసం, రాష్ట్రం కోసం అత్యుత్తమ సేవలు అందించి ఉన్నత స్థాయిలో ఉన్న వారి జీవితగాథ, త్యాగాలు తెలుసుకోవలసిన అవసరం నేటి తరానికి ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ఈ తరం వారు చాలా వేగవంతంగా ఉంటున్నారని టీవీలో, సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుత పరిస్థితులను చూస్తున్నారే తప్ప,బీ ఈ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి గతంలో మన పూర్వీకులు, పెద్దలు ఏ రకంగా కష్టపడ్డారో తెలుసుకోలేకపోతు న్నారని అన్నారు. మనం ఈ స్వేచ్ఛ గాలులను పిలుస్తున్నామంటే, మాట్లాడే స్వాతంత్ర్యం పొందామంటే, మనం ఓటు హక్కు ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులను, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రులను ఎన్నుకుంటున్నామంటే, అది ఆషామాషీగా వచ్చిన స్వాతంత్ర్యం కాదన్నారు. ఎంతోమంది తమ విలువైన జీవితాన్ని, యవ్వనాన్ని జైలులో దరపోసారని, ప్రాణాలు సహితం త్యాగం చేశారాన్నారు. నేటి తరం ఎక్కువ సమయం ఫోన్ కే కేటాయిస్తున్నారని, విలువైన సమయాన్ని విజ్ఞానానికి, విషయ పరిజ్ఞానానికి వినియోగించాలన్నారు. గురుకుల పాఠశాలలో 5 వ తరగతి నుంచి చదివిన పేద విద్యార్థులు ఎక్కువమంది ఐఐటీలో ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు. అందుకు కారణం వారికి చదువే తప్ప టీవీ, ఫోన్ అనే ధ్యాస లేకపోవడమే అన్నారుస్వేచ్ఛాయుత భారత దేశంలో ప్రతి పౌరుడు ఎక్కడికైన వెళ్లవచ్చు, ఎక్కడికైనా విహరించే పరిస్థితులు గతంలో ఉండేవని, దుష్ట సంఘటనలు వల్ల ఇపుడు ఆ పరిస్థితులు కనబడకుండా భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా భారత ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిజంలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు సమాజంలో తప్పులు ఎంచుతూ, మంచిని ప్రోత్సహించే విధంగా పనిచేయాల న్నారు. గతంలో తమ మాటలు, కార్యక్రమాలను తర్వాత రోజు వచ్చే దినపత్రికలో ఆతృతగా చూసేవారమని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిమిషాల్లో వార్తలు సామాజిక మాధ్యమాలు ద్వారా చూస్తున్నామని అన్నారు.

సామాజిక మాధ్యమ మీడియాకు ప్రజలు బానిసలు అవుతున్నారని, దానిలో మంచి చెడు చూడకుండానే ప్రతిదీ ఫార్వర్డ్ చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు వృత్తి నైపుణ్యంతోపాటు నైతిక విలువలు పెంపొందించు కోవాలన్నారు. యువ జర్నలిస్టులు నైతిక విలువలను కాపాడుకుంటూ జర్నలిజానికి మరింత వన్నె తేవాలని సూచించారు. ప్రత్యేక ఆహ్వానితులు తెదేపా రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకచారి, తమిరి శివ ప్రసాద్, కట్టోజు సన్నయ దాసు, బత్తినపాటి చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రసాద్ బాబు, ఏపీఎంవీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ లు మాట్లాడుతూ జాతీయ నాయకుల జీవిత చరిత్రను, వారి స్ఫూర్తిని తెలియజేసే విదంగా ఏపీజేయూ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక అవార్డులను రాష్ట్రంలో వివిధ సేవలు అందించిన వారిని గుర్తించి ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని సూచించారు. సభకు జ్ఞాని జైల్ సింగ్ జాతీయ స్మారక పురస్కారాల అధ్యక్షుడుగా అడవికొలను ట్రస్ట్ చైర్మన్ అడవికొలను వేణుగోపాల్ కృష్ణ సారధ్యం వహించగా కో ఆర్డినేటర్ గా ఏపీజేయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, కన్వీనర్ గా గాదంశెట్టి శేఖర్ బాబు లు అధ్యక్షత వహించారు. అత్యుత్తమ సేవలు అందించిన జర్నలిస్టులతో పాటు సేవా రంగంలో విశిష్ట సేవలు అందించిన సామాజిక సేవా కర్తలకు ముఖ్య అతిథి షరీఫ్ చేతుల మీదుగా శాలువాలు కప్పి జ్ఞాపిక, సిల్వర్ పతకాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీజేయూ ఉపాధ్యక్షుడు తోట విష్ణు వర్ధన్, యం సూర్య భాస్కరరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు బొడ్డు కృష్ణ భగవాన్ ( ఆదరణ ట్రస్ట్), మనపాటి చక్రవర్తి (వినోద్ ఫౌండేషన్), శివకోటి శ్రీనివాసరావు ( గాయత్రి విశ్వకర్మ సమితి), గాదంశెట్టి సాయికృష్ణ సంపత్ కుమార్, సుబ్బయ్యచారి, సుధాకర్ (తిరుపతి పవర్), హేమసుందర్ ( గ్రేటర్ టుడే), గురుకాంతాచారి తదితరులు ఉన్నారు.

## అహిర్ రెజిమెంట్ మా హక్కు : జాతీయ రక్షణ కోసం అహిర్ రెజిమెంట్

### రేజింగ్ లా కలశ యాత్ర ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ బంకా దత్తాత్రేయ యాదవ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) ను ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ "రేజింగ్ లా కలశ యాత్ర" ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ బంకా దత్తాత్రేయ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం భారత దేశ మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు "రెజాంగ్ లా కలశ యాత్ర"ను అఖిల భారత యాదవ మహాసభ ప్రారంభించినట్లు దత్తాత్రేయ తెలిపారు. రెజాంగ్ లా రాజ్ కలశ్ యాత్ర బీహార్ లో ఎప్రిల్ 13 వ తేదిన మొదలయ్యిందనీ,బీహర్ నుండి జార?ండ్ , బెంగాల్ , ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీలో పర్యటించి చివరగా నవంబర్ 18న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో యాత్ర ముగుస్తుంది. అంధ్ర ప్రదేశ్ లో "రేజాంగ్ లా రాజ్ కలశ్ యాత్ర" జూన్ 30 న ఇచ్చాపురం నుండి బయలు దేరి జూలై 14 , తిరుపతి లో ముగుస్తుందన్నారు.

ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 8 యుద్ధాల్లో రేజంగ్లా యుద్ధం కథ దేశానికి గర్వకారణమన్నారు. 18 నవంబర్ 1962న, భారతదేశంలోని లడఖ్‌లోని రెజాంగ్ లా పాస్ వద్ద చైనా తో పోరాడిందన్నారు.కుమావోన్ రెజిమెంట్ లో 120 మంది యాదవ సైనికులు ఉన్నారన్నారు. వీరికి మేజర్ షైతాన్ సింగ్ నాయకత్వం వహించారన్నారు. 120 మంది అహిర్ లు ( యాదవులు) భారతీయ సైనికులు 5000 మంది చైనీస్



దళాలను ఎదుర్కొన్నారన్నారు . ఈ దాడిలో 1310 మంది చైనా సైనికులను హతమార్చారనీ,114 మంది ధైర్యవంతులైన అహిర్లు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. 3 నెలల తరువాత 10 ఫిబ్రవరి 1963న యుద్ధభూమిని సందర్శించిన భారతీయ శోధన బృందం నిర్ఘాంత పోయే విషయాలను చవిచూసిందన్నారు. చనిపోయిన వ్యక్తుల ఘనీభవించిన మృతదేహాలు ఇప్పటికీ వారి చేతుల్లో తుపాకీలను పట్టుకుని, వారి ఛాతీపై బుల్లెట్లను కలిగి ఉన్నాయన్నారు. యాదవ శౌర్యం వలనే చైనా పురోగతిని విజయవంతంగా ఆపడమే కాకుండా, చుషుల్ విమానాశ్రయాన్ని రక్షించ కల్గిందన్నారు. తద్వారా 1962లో లడఖ్ ప్రాంతమంతా చైనా ఆక్రమించడాన్ని నిరోధించిందన్నారు. వీరి జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం మరియు భారత సైన్యం రెజాంగ్లాలో అహిర్ ధామ్ కూడా నిర్మించారన్నారు.స్వతంత్ర పోరాటంలోనూ, దేశ రక్షణ కోసం ఎన్నో ఏళ్లుగా ముందుండి పోరాడి త్యాగం చేసిన ( అహిర్ ) యాదవుల కోసం అహిర్ రెజ్మెంట్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాగైతే యాదవుల శౌర్య పరాక్రమాలు దేశ ప్రజలకు తెలియపరచాలనే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ జాతీయ పెద్దలు నిర్ణయించినట్లు దత్తాత్రేయ తెలిపారు. దేశ రక్షణకు కట్టుబడి ప్రాణాలను బలిపెట్టిన యాదవ వీరులకు గుర్తుగా గతంలో ఉన్న ఆహిర రెజిమెంట్ ను పునర్దించాలని డిమాండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## జిల్లా లో మే 19 నుంచి మే 28 వ తేదీ వరకు పదవ తరగతి , ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు.

### విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా పకడ్బందీ ఏర్పాట్లు డిఆర్ఓ, టి. సీతారామ మూర్తి.



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా లో మే 19 నుంచి మే 28 వ తేదీ వరకు పదవ తరగతి , ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ డీఆర్వో ఛాంబర్ లో పదో తరగతి , సప్లమెంటరీ పరీక్షలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ విద్యా సంవత్సరం కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పదవ తరగతి , ఇంటర్ ఏపీ ఓపెన్ స్కూల్ (అపోస్) సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షల కోసం పదవ తరగతి విద్యార్థులు , ఇంటర్ ఓపెన్ స్కూల్ విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

పరీక్ష ప్రారంభం అయ్యే గంట ముందు నుంచి పరీక్ష కేంద్రంలోకి అను మతించడం జరుగుతుంద న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ని రంతర విద్యుత్తు సరఫరా ఉం డాలని తెలిపారు. పదవ తరగ తి సప్లమెంటరీ పరీక్షలు ఉద యం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయని తెలిపారు.

మెడికల్ క్యాంపు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ , అత్యవసర మందు లు అందుబాటులో ఉండే వి ధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించా రు.పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 28 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యా ర్థులు 3167 ప్రవేటు విద్యార్థులు 686 మం ది మొత్తం 3853 మంది వి ద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారని తెలిపారు. ఏపీ ఓపెన్ స్కూల్ చెందిన పదవ తరగతి విద్యార్థులు 589 మంది విద్యార్థులు 6 పరీక్షా కేంద్రాలలో , ఇంటర్ విద్యార్థులు 771 మంది 4 పరీక్షా కేంద్రాలు సప్లిమెంటరీ పరీక్షల కోసం సిద్ధం చేశామని తెలియ చేశారు.



ఫ్లైయింగ్ స్క్వాడ్ కింద నలుగురు డిప్యూటీ తాసిల్దార్ లో నియ మించడం జరుగుతుందని తె లిపారు.

పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు, ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను భద్ర పరి చిన సెంట్రల్ స్ట్రాంగ్ రూమ్ నుంచి ఆయా పరీక్షా కేంద్రా లకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.నిర్దుష్టమైన రూట్ మ్యాప్ ను అనుసరించి ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు సప్లిమెంటరీ పరీక్షల మెటీరియల్ తరలించుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తి అయిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా పంపే ప్రక్రియ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ముందు గానే పరీక్షా కేంద్రాలకు చేరుకో వాలన్నారు. పరీక్ష కేంద్రాల స మీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ మూసి ఉంచాలని తెలిపారు.పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సం ఖ్య ఆధారంగా పోలీసు భద్ర తా ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలన్నారు.

పరీక్ష ప్రారంభం కు గంట ముం దు, తరువాత రెండు గంటల పాటు నిరంతర విద్యుత్తు సర ఫరా ఉండేలా విద్యుత్తు అధి కారులు చర్యలు తీసుకోవా లని తెలిపారు. మునిసిపల్, పంచాయతీ అధికారులు సాని టేషన్, డ్రింకింగ్ వాటర్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో ప్రశ్న జవాబు పత్రాలు రవాణా చేసేందుకు అవసర మైన క్లోస్డ్ డి ఎస్ ఎమ్ జి వాహనాలు, ఇతర వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఈవో కే వాసుదేవరావు, అసిస్టెంట్ కమిషనర్ విద్యాశాఖ, లక్ష్మీ కుమారి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, సిహెచ్ సంపత్ కుమార్, ఎస్ ఐ, పివి నారా యణస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పి జాన్సన్ రాజు, ఈ ఈ, ఏపీ ఈపీ డీసీఎల్, ఎం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలిక చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
### ఎస్ఐ పి చెన్నారావు



ప్రజాభూమి, కామవరపుకోట

కిషోర్ బాలిక చట్టం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తడికలపూడి ఎస్సై పి చెన్నారావు అన్నారు. ఉప్పలపాడు గ్రామ సచివాలయ పరిధిలో గల రామన్నపాలెం పంచాయతీ కొత్తూరు వారి గూడెం అంగన్వాడీ సెంటర్ లో కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగమైన 4వ సెషన్ అయినటువంటి బాలల హక్కుల చట్టం మరియు ఫోక్సో చట్టం అవగాహన కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ప్రాజెక్ట్ సిడిపిఓ పి. బ్యుల మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల నివారణ చట్టం గురించి వివరించారు. అలాగే తడికలపూడి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయినటువంటిపి. చెన్నారావుమాట్లాడుతూ పోక్సోచట్టంగురించి, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై అవగాహన మరియు సమస్యలను ఏవిధంగా ఎదుర్కోవాలి అనే అంశాలపై ఆడపిల్లలకు అవగాహన కలిగించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు జిఎంఎస్ కే యం. భారతి కామవరపుకోట సెక్టార్ సూపర్వైజర్ బి. మంగాదేవి, ఉప్పలపాడు సచివాలయ పరిధి అంగన్వాడి వర్కర్స్, ఆయాలు, ఆశ వర్కర్స్ మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## బోర్‌ను తగలబెట్టిన దుండగులు

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో పారేపల్లి వెంకటాచార్యులు తండ్రి లక్ష్మీనారాయణ కు సంబంధించిన, రోడ్డు పక్కన ఉన్న పొలంలోని బోరును.. గుర్తు తెలియని దుండగులు బోరుచుట్టు పామాయిల్ కమ్మలు పేర్చి నిప్పు పెట్టడంతో బోర్ కు సంబంధించిన ప్లాస్టిక్ కేసింగ్, పైపు పూర్తిగా కాలిపోవడంతో మోటార్ బోరులో పడిపోయింది. బోరు మొత్తం పూర్తిగా ధ్వంసం అయిపోయింది. సమాచారం అందుకున్న తడికలపూడి ఎస్సై చెన్నారావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పూర్తిగా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఎస్సై చెన్నారావు తో పాటు సర్పంచ్ గూడపాటి కేశవరావు, శ్రీనివాసరావు,బాబ్జీ, రాంబాబు తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## బుట్టాయగూడెం ప్రెస్ క్లబ్ యూనియన్ కు నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాభూమి,బుట్టాయగూడెం



బుట్టాయగూడెం ప్రెస్ క్లబ్ యూనియన్ కు నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం జరిగిన ప్రెస్ యూనియన్ కార్యవర్గ ఎన్నికలలో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా నూకల కాంతినాథ్, అధ్యక్షుడిగా కట్టా మధుసూదన్ బాబు, ఉపాధ్యక్షుడిగా మద్రి రమేష్, కార్యదర్శిగా అందుగుల నానాజీ రావు, సహాయ కార్యదర్శిగా నడపాల సోమరాజు, కోశాధికారిగా నిట్టా రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. బుట్టాయిగూడెం ప్రెస్ క్లబ్ యూనియన్ కు ఎంపికైన నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు అభినందించారు.

## అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ వెట్రి సెల్వి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి




అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన 'మాక్ డ్రిల్' అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలు సంసిద్దులుగా ఉండేలా, ప్రజలకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాకినాడ నుండి వచ్చిన కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యులు కూడా ఈ మాక్ డ్రిల్ నిర్వహించడంలో సహకరించారన్నారు. జిల్లాలో తుఫానులు , వరదలు, వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు 149 అంబులెన్స్ లు, 4000 వేల మంది పారా మెడికల్ సిబ్బంది, 475 మంది ఎన్ సి సి వాలంటీర్లు, 8 ఫైర్ ఇంజన్లు, 40 అగ్నిమాపక పరికరాలతో పాటు పోలీసు, రెవిన్యూ, ఫైర్, రాష్ట్ర విపత్తు నివారణ సిబ్బంది ఉన్నారన్నారు. వీరందరితో మండలాలలో అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవడంపై 'మాక్ డ్రిల్స్' నిర్వహించి అవగాహన కలిగిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. విపత్తు సమయంలో ఆయా ప్రాంతాలలో 3 సార్లు సైరెన్ మోగించడం జరుగుతుందని, వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలలో తలదాచుకోవాలన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు
### రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలోని ఉద్యోగాలలో స్థానిక గిరిజనులకే పూర్తి ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. మండలంలోని సింగన్నపల్లి కాలనీలో క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను స్థానిక గిరిజనులకే కేటాయిస్తారని పేర్కొన్నారు. గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000 సంవత్సరంలో జీవో-3 చెప్పినట్లు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో 3 పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు అన్ని విధాల న్యాయం చేయడానికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. రద్దయిన జీవో -3 స్థానంలో గిరిజనులకు లబ్ధి చేకూరే విధంగా తీసుకోవాల్సిన నిర్ణయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు.

## మే 13. నేను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజు
### ఎంపీ పుట్టా. మహేష్ కుమార్



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

మే 13. నేను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజు. గత సంవత్సరం ఇదే రోజున మీరు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి, నాకు అఖండ విజయాన్ని అందించి, ప్రజా సేవకు ఒక గొప్ప అవకాశం ఇచ్చారు. మీ విలక్షణమైన తీర్పుతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ విజయాన్ని సాధించడానికి మీరు చూపిన ఆదరణకు, మమ్మల్ని నమ్మి ఇచ్చిన ఆమోదానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గడిచిన సంవత్సరంలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను నిత్యం కృషి చేస్తున్నాను. మీరు చూపిన ప్రేమ, ఆదరణ, విశ్వాసం నాకు శక్తిని ఇచ్చాయి. ప్రజల కోసమే పని చేయాలి అన్న అభిమానం నాకు ప్రతి రోజూ ప్రేరణగా మారింది. ఈరోజు, మన ప్రజాస్వామిక విజయానికి గుర్తుగా, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు చూపిన ఆశీర్వాదం ఎల్లప్పుడూ నా మీద ఉండాలని కోరుకుంటున్నాను.

## చింతలపూడి కాలువ గట్టు...! మాయమైపోతుంది,

### అర్ధరాత్రి లేదు అపరాత్రులు లేదు! నిత్యం మట్టి తోలకాలు! కన్నెత్తి చూడని అధికారులు!

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి





అక్రమాలు అరికట్టాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు..., పగలైతే స్థానికంగా ఉండే జెసిబి యజమానులు, రాత్రి దాటితే ఏకంగా టిప్పర్లతో మట్టిని యదేచ్ఛగా దోచుకుపోతున్న సంఘటన ఇది! వివరాల్లోకి వెళితే మండలంలోని చింతలపూడి ఎత్తిపోతల పథకంలో కాలువ రౌతు గూడెం నుండి మలగలంపల్లి, టి గంగన్నగూడెం, దర్భగూడెం వరకు సుమారు పది కిలోమీటర్ల కాలువకు ఇరువైపుల వ్యాపించి ఉంది. ఈ మధ్యకాలంలో టీ గంగన్నగూడెం పరిసర ప్రాంతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఓ గుత్తేదారు కొత్తగా నిర్మాణం చేపడుతున్న వ రహదారికి గ్రావెల్ ప్యాక్ కోసం రాత్రి అయితే చాలు ప్రోక్లైన్ తో అధిక సంఖ్యలో టిప్పర్లతో భారీ ఎత్తులో మట్టిని తరలించపోతున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారుల కనుసన్నల్లోనే:**-చింతలపూడి ఎత్తి పోతల కాలువ గట్టునుండి నిత్యం మట్టి, గ్రావెల్ తరలి పోతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గట్టు వ్యవహారం ఇరిగేషన్ శాఖకు సంబంధించినది కావడంతో ఆ శాఖ అధికారులు స్థానికంగా లేకపోవడం, రెవెన్యూ అధికారులు ఉన్న తమకేమి సంబంధం అంటూ.... ప్రశ్నలు తలెత్తడంతో మట్టి మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు.

**ప్రమాదకరంగా త్రవ్వకాలు:**-చింతలపూడి కాలువ గట్టులో త్రవ్వకాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ అక్రమ త్రవ్వకాలు ఎలా ఉన్నాయి అంటే పొరపాటున మనుషులు కానీ, పశువులు కానీ పగటిపూట గట్టు సమీపానికి వెళితే గట్టు పై బాగాలైనా చరియలు (ల్యాండ్ స్లైడ్) విరిగి మీద పడే ప్రమాదం లేకపోలేదు అంటే పరిస్థితి ఎలా ఉందో? అర్థం చేసుకోవాలి.

**నిఘా ఏర్పాటు చేయాలి:**-నిత్యం అక్రమంగా తరలిపోతున్న మట్టిని నియంత్రించేందుకు ఇరిగేషన్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే మునుముందు కాలువకు రక్షణగా ఉండాల్సిన గట్టు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు . ఇకనైనా సంబంధిత అధికారులు చింతలపూడి కాలువ గట్టు నుండి మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా చేపడుతున్న రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజల సార్వత్ర కోరుతున్నారు.

**అధికారుల వివరణ :**-జీలుగుమిల్లి తాసిల్దార్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి అందజేశామని ఆయన చెప్పారు. ఇప్పటికే ఆ మట్టితోలకాల పైన తన దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. దానిపైన కేసులు పెట్టాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించానని చెప్పారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ మాకు ఆ కాలవపైన ఏ విధమైన సమాచారం లేదని, చింతలపూడి ఎత్తుకుపోతల పథకం అధికారులకు బద్రాయించామని, ఆ శాఖ అధికారులే చర్యలు తీసుకోవాల్సిందని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం జంగారెడ్డిగూడెం లో ఉన్నారని వారిని సంప్రదించాలని చెప్పారు. ఆ శాఖ అధికారులకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని పరిస్థితి నెలకొంది. ఎవరు ఎవరికి చేసిన ఈ శాఖ పైన లిఫ్ట్ చేసే అధికారులు లేకపోవడం ఈ ప్రాంతపు ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యంగా భావిస్తున్నారు.

## గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలి.: జిల్లా ఆదివాసి జెఎసి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. మండలంలోని బూసరాజుపల్లి సింగన్నపల్లి కాలనీలో ఆదివాసి జేఏసీ అత్యవసర సమావేశం కమిటీ వైస్ చైర్మన్ కురసం దుర్గారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్, జిల్లా ఆదివాసి జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఎన్నికల హామీలో భాగంగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే అని ప్రకటించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ హామీ నెరవేరాలంటే తక్షణమే గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేసి, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులకు ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు, హక్కులు ఉన్నాయని వాటిని పరిగణంలోకి తీసుకోకుండా సాధారణ చట్టాలను అమలు చేస్తే ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు శాంతియుతమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిడిఏ ల వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ ప్రధాన కార్యదర్శి సోడెం ముక్కయ్య జాయింట్ సెక్రటరీ తెల్లం లక్ష్మణరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవిప్రసాద్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు సోడెం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం గంగరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు రవ్వా బసవరాజు, ప్రధాన కార్యదర్శి పొడియం కొవ్వాడయ్య, బుట్టాయిగూడెం మండల సర్పంచ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కుంజా వెంకటేశ్వరరావు,ఆదివాసీ నాయకులు కుంజా గంగులు, చోడెం రామచంద్రరావు, కుంజా శివరామకృష్ణ, మొట్టుం గోవర్ధన్, పాల్గొన్నారు.

## జీఓ నంబర్ 3 ను మళ్ళీ పునరుద్ధరిస్తాం అనే చర్యకు హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



జి ఓ నంబర్ 3 ను మళ్ళీ పునరుద్ధరిస్తాం అని సీఎం నారా చంద్రబాబు నాయుడు చర్యకు వి ఆర్ పురం మండల టిడిపి ఆదివాసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రేఖపల్లి వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివాసీ నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయం రామరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ, న్యాయశాఖ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు 100% ఉండే విధంగా కేంద్రంలోని న్యాయానిపునులతో చర్చించి రిజర్వేషన్ ఆదివాసులకు ఉండే విధంగా చూడాలని చెప్పడం జరిగిందనీ అన్నారు. 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 275 జీవోను తీసుకువచ్చి ఆదివాసులకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏజెన్సీలో కల్పించడం జరిగిందనీ పేర్కొన్నారు. 2000సం,లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవో నెంబర్ 3ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకుని వచ్చి 4626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ గిరిజనులకు మాత్రమే ఇవ్వడం జరిగిందనీ, ఉపాధి అవకాశాలు ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ కల్పించడం జరిగిందనీ, 2020లో సుప్రీంకోర్టులో పిటిషన్ పెట్టడంతో జీవో నెంబర్ 3 కొట్టివేయడంతో ఆదివాసుల ఉపాధి అవకాశాలు కోల్పోవడం జరిగిందనీ తెలిపారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆదివాసుల హక్కుల రిజర్వేషన్ పై ఎటువంటి చర్యలు తీసుకొకపోవడంతో ఆదివాసులకు తీరని అన్యాయం జరిగిందనీ, కావున గత ఏడాది అరకు ఎన్నికల ప్రచారం లో ఆదివాసి ప్రాంతాల్లో జీవో నెంబర్ మూడు ను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తామని, ఆది వాసులకు ఎటువంటి అన్యాయాన్ని చేకూర్చమని నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగానే గిరిజన సంక్షేమ శాఖ, అధికారుల సమావేశంలో జీవో నెంబర్ త్రీ కు బదులు వేరే జీవోను గిరిజనులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు న్యాయా నిపులకు ఆదేశాలను జారీ చేయాలని సూచించడం జరిగింది. అలాగే మళ్ళీ జీవో నంబర్ 3 కి పునరుద్ధరణకు ప్రాణం పోస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వి ఆర్ పురం మండలం గిరిజన ప్రజలందరూ తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వాళ్ళ రంగారెడ్డి (జడ్పిటిసి), వాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి (ఎంపీటీసీ), బురక కన్నారావు, పాయం లక్షణరావు, పోడియం రాజు , బురక సారయ్య , కారం సిరమయ్య, సవలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు లేవని కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్న ప్రభుత్వాలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




మహిళా హక్కుల కోసం పోరాటాలే మార్గమని, ఎన్నికల సందర్భంగా ప్రభుత్వాలు ఉచిత హామీల మీద హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టి, అధికారం అనే అందలం ఎక్కగానే ఆ హామీలను గాలికి వదిలేసి నిధులు లేవని పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ఐద్వా ఉపాధ్యక్షురాలు సీహెచ్ రమణి అన్నారు. మండలంలోని సున్నంవారి గూడెం గ్రామంలో జరుగుతున్న ఐద్వా రాజకీయ శిక్షణా తరగతులు మంగళవారం నాటికి రెండోవ రోజుకు చేరుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐద్వా ఉపాధ్యక్షురాలు సీహెచ్ రమణి పాల్గొని మాట్లాడుతూ తల్లికి వందనం, ఫ్రీ గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం కల్పించకుండా, నిరుద్యోగ భృతి 3000 ఇంట్లో ఉండి పనిచేసే మహిళలకు నెలకు 1500 ఇస్తామని చెప్పి మభ్యపెట్టి నేడు ఓడ సామెత బోడి మల్లయ్య లా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వతీరు పై ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా మహిళలందరూ మనకు జరిగే అన్యాయంపై కలిసికట్టుగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవ్వాలని కోరారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా చైతన్యం పెరగాలని విద్యార్థులు యువతీ యువకులు స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో మనకు జరిగే అన్యాయాలపై పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో ఆదివాసి హక్కులు చట్టాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని ప్రజాసంఘాల ఐక్య ఉద్యమాలు భవిష్యత్తులో తీవ్రతరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఐ .పద్మ, సున్నం పార్వతి, ముర్రం రంగమ్మ, వీరమ్మ, సుబ్బమ్మ , రాములమ్మ , తోడం చిన్న బూబమ్మ, సర్పంచులు , ఎంపీటీసీలు, మరియు చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం, మండలాల నుంచి మహిళలు, విద్యార్థినిలు, యువతులు విరివిగా పాల్గొన్నారు.

## వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి

ప్రజా భూమి అంబాజీపేట

పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం వైఎస్ఆర్సిపి యూత్ ఆధ్వర్యంలో అయినవిల్లి మండలం నేదునూరి పెదపాలెం వద్ద ఏర్పాటుచేసిన వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, ఎక్స్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు, కుడిపూడి భరత్ భూషణ్ , ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి డైల్ యువర్ డిపో మేనేజర్

### ఆర్టీసీ డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం డిపో పరిధిలో ఉన్న ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలోనే సురక్షితంగా ప్రయాణించి సంస్థ పురోగతికి తోడ్పడాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ ఒక ప్రకటనలో మంగళవారం విజ్ఞప్తి చేశారు. మెరుగైన సేవలు అందించేందుకు ప్రయాణకుల నుండి సలహాలు సూచనలు సేకరించినమిత్తమై ఈ నెల 15వ తేదీన ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైల్ యువర్ ఆర్టిసి డిపో మేనేజర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఏలేశ్వరం ఆర్టీసీ డిపో నుండి ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఇంకా మెరుగైన సౌకర్యాలు ఏమైనా కావాలా అవసరమా అనే అంశాలపై తనకు చరవాణి ద్వారా సలహాలు సూచనలు చేయాలని ఆయన కోరారు ఈ మేరకు చరవాణి నెంబర్ 99 5922 5532 ఫోన్ చేసి తమ అమూల్యమైన సలహాలు సూచనలు చేయాలన్నారు.

## రౌతులపూడి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి దివ్య శిఖర ప్రతిష్ట మహోత్సవం...

### అమ్మవారు నియోజవర్గ ప్రజలను చల్లగా చూడాలని ప్రార్ధించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి రౌతులపూడి



రౌతులపూడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి దివ్య శిఖర ప్రతిష్టామహోత్సవ కార్యక్రమంలో మంగళవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలలో నివసిస్తున్న ప్రజలందరూ సుఖసంతోషాలతో తులతూగాలని ప్రార్ధించారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అమ్మవారు సహాయం చేయాలని కోరుకున్నానన్నారు. అంతేకాక శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి నలుమూలల నుండి టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బాలల హక్కులు, పోక్స్ యాక్ట్ గురించి బాలికలకు అవగాహన..

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలోని రాజపూడి అంగన్వాడీ కేంద్రం నందు కిషోరి బాలికల శిక్షణ కార్యక్రమంలో .పూర్ణిమ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ బాలలకు హక్కులు ఉంటాయని వాటి గురించి కిషోరి బాలికలకు వివరించారు జీవించే హక్కు:అమ్మ కడుపులో పిండం గా ఉన్నప్పుడు హాస్పిటల్ నందు లింగ నిర్ధారణ చేయకూడదు అని లింగ నిర్ధారణ లో ఆడపిల్ల అని తెలిసి న వెంటనే అబార్షన చేయించ కూడదు వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు.రక్షణ పొందే హక్కు:బాల్య వివాహాలు నుండి రక్షణ, లైంగిక వేధింపులు, బాలకర్మిక వ్యవస్థ నుండి రక్షణ కల్పించడం అభివృద్ధి చెందే హక్కు:విద్య, ఆరోగ్యం, పోషణ,ఆటలు వలన అభివృద్ధి చెందుతారు భాగస్వామ్యం హక్కుసంఘం లో తమ అభిప్రాయాలను వ్యక్త పరచాలని కుడా తెలియజేశారు.అనంతరం క్విజ్ ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. కిషోరి బాలికలు అందరూ గోటింటా కుతో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, 1098, విమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ హెల్ప్ లైన్ 100, కిషోరి వికాసం చేతులలో రాసుకున్నారు. ఇలా వినూతం గా వేసుకుని గోరింటాకు చెరిగి పోయేలోపు నెంబర్ లు గుర్తు ఉంటాయని. ఈ శిబిరం ద్వారా మంచి విషయాలు చెపుతున్నారని కిషోరి బాలికలు అన్నారుఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ .లోవ, సూపవైజర్ అమ్మాజీ, లు అంగన్వాడీ టీచర్స్, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన జ్యోతుల నవీన్





ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మే 13వ తేదీ మంగళవారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ముందుగా జగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో పిల్లి వారి పరిశుద్ధ వివాహ మహోత్సవానికి హాజరై చిరంజీవి రాజేష్, లావణ్య దంపతులకు ఆశీస్సులు అందించారు. అనంతరం జగ్గంపేట శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిమ్మకాయల వారి రజస్వల వేడుకలకు హాజరై వీర సుష్మకు ఆశీస్సు అందించారు. అనంతరం రాజపూడి చల్లా నాగేశ్వరరావు ఫంక్షన్ హాల్ లో గల్లా వారి, కేశినేడి వారి వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై చిరంజీవి హరి, సునీత దంపతులకు ఆశీస్సులు అందించారు. జగ్గంపేట మండలం మావిడాడ గ్రామంలోపెంటకోట నాగేశ్వరరావు గారి కుమారుడు పెళ్ళికొడుకు చిరంజీవి అనిరుద్, నందిని దంపతులను ఆశీర్వదించి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, మారిశెట్టి రాధా, మండపాక అప్పన్న దొర, బోండా రాజేష్, రాయి సాయి, బచ్చుల సుధీర్, చెలికాని హరిగోపాల్, బొడ్డేటి సుమన్, మారిశెట్టి గంగ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

### పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేదలకు అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తి సోమరాజు, కురుమల్ల నాగేశ్వరావు, డ్రిల్ మాస్టారు, సతీష్, శ్రీను ఇతరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగర్ పంచాయతీ ప్రజలకు తీపి కబురు..

### కోతుల బెడద నుండి విముక్తి చేస్తున్న అధికారులు...

### కృతజ్ఞతలు తెలియజేస్తున్న నగర పంచాయతీ ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 20 వార్డ్ లలో కోతుల బెడదా తో అల్లాడి పోతున్న ప్రజలకు నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ తీపి కబురు చెప్పారు. ఏలేశ్వరం మండల కేంద్రం అయిన ఏలేశ్వరంలో గత 15 సంవత్సరాల నుండి కోతులతో ప్రజలు విసుగు చెంది అల్లాడిపోతున్నారు. గృహాలలో చోరబడి ఏమంటే అవి పాడు చేయడం అంతేకాక మనుషులను సైతం వదలకుండా వారిని గాయపర్చడం తో వాటి వల్ల అనేకమంది గాయాలు పాలు అయ్యి అస్వస్థతకు గురైన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇటీవల కాలంలో కోతులు రెచ్చిపోయి మనుషులను సైతం గాయపరచడం జరిగింది అనేకమందికి స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రధమ చికిత్స చేసి కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కూడా పంపిన సంఘటనలో ఉన్నాయి. దీనితో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆదేశాలు మేరకు కమిషనర్ ఎం సత్యనారాయణ స్పందించి నగర పంచాయతీ లో కోతుల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో వాటి నుండి విముక్తికి చర్యలు చేపట్టారు. కోతులను పట్టించేందుకు ప్రత్యేక బృందాలను రప్పించి వారిద్వారా చర్యలు చేపట్టినట్లు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గత 3 రోజుల నుండి దాదాపు 380 కోతులను పట్టించి సురక్షితంగాఉండే అడవి ప్రాంతాలకు తరలిస్తున్నామని ఆయన వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏలేశ్వరం నగర్ పంచాయతీ పరిసర గ్రామాల నుండి రైతులు ఇతరులు కోతులను చేపల వేటకు వేసే వలలతో వాటిని పట్టి ఏలేశ్వరం శివారన అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్ల పై తీసుకువచ్చి వదిలి వేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది వీటితో ఏలేశ్వరం లోని 20 వార్డులలో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నాయి నగర పంచాయతీలో ఉన్న అన్ని వార్డులలో అధికారులు పర్యవేక్షించి కోతులు ఎక్కడన్నా వాటిని పట్టే సురక్షిత అటవీ ప్రాంతాలలో వదిలేయాలని ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య పుణ్యమా అని నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ శీఘ్రముగా స్పందించి చర్యలు చేపట్టినందుకు ప్రజలు వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

## డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు అభిమానుల ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

### వివేకానంద సేవా సమితి కార్యక్రమాలు భేష్

### ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డా.సౌమ్య మైఖేల్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దాతల సహకారంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు ప్రతి రోజు మినరల్ వాటర్ అందిస్తున్నారు.డీసీసీబీ చైర్మన్ గా తుమ్మల రామస్వామి (బాబు) ఎంపిక కావడంతో ఆయన అభిమానులు మజ్జిగ చలివేంద్రానికి ఆర్థిక సహాయం అందించినట్లు వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మైఖేల్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టికొని ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడుతూ దాతలని అభినందించారు.ఎమ్మెల్యే సత్యప్రభ రాజా సహకారంతో తల్లి బిడ్డ క్షేమానికి ఆసుపత్రిలో ఉచితంగా అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించికోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుమ్మల బాబు అభిమాని మిరియాల శ్రీరామ్,మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు ఎడమ కాలవలో ఈతకు దిగిన ఇద్దరు విద్యార్థులు నీటి ఉధృతికి కొట్టుకుపోగా ఒకరు క్షేమం మరొకరు గల్లంతు.

### విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని అధికారుల సమన్వయంతో గల్లంతయిన యువకుడి ఆచూకీ కై చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామంలో తొమ్మిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఏలేరు ఎడమ కాలువలో ఈతకు దిగడంతో ఇద్దరు నీటి ఉధృతికి కొట్టుకు పోయారు.వారిలో ఒకరిని స్థానికులు రక్షించారు. అయితే మరొకరు గల్లంతయ్యారు. గ్రామానికి చెందిన పెద్ద సంకర్లపూడి గ్రామానికి చెందిన పంది వీర వెంకట సత్యనారాయణ ( విఘ్నేష్)గల్లంత్తు అయినట్లు తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఉటా ఉట్టిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాగా అతని ఆచూకీ కోసం ఎమ్మెల్యే సత్య ప్రభ నేతృత్వంలో గజ ఈతగాళ్లు ఫైర్ సిబ్బంది పోలీస్ అధికారులను రప్పించి స్థానికులతో ఆమె తీవ్రంగా కృషి చేస్తున్నారు. స్థానికులచే రక్షించబడిన కాకినాడ సిరి అనే యువకుడ్ని ఏలేశ్వరంలో చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కాకినాడ మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఏలేరు ప్రాజెక్టు అధికారులతోనూ, ఫైర్ సిబ్బందితోను పదేపదే మాట్లాడుతూ గల్లంతయిన యువకుడి ఆచూకీ వీలైనంత త్వరగా తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఏలేరు ఎడమ కాలువ నీటి ఉధృతిని తగ్గించాలని అధికారులతో మాట్లాడారు. ఫైర్ సిబ్బందితో మాట్లాడి గజ ఈతగాళ్లను రప్పించారు. సుమారు రెండు గంటలపాటు ఘటనా స్థలం వద్దే ఉండి ఏలేరు కాలువపై పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబాలకు ఆమె ధైర్యం చెప్పి ఓదార్చారు.

## ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్వడంలో విఫలం

### పిసిసి సభ్యుడు గోపాలకృష్ణ

ప్రజాభూమి అమలాపురం

ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని పి సి సి సభ్యులు రుద్రరాజు గోపాల కృష్ణ రాజు విమర్శించారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని చెప్పి మొదట విడత సిలిండర్ తీసుకున్న వారికి రూ 822.38 పైసలు అకౌంట్ కు జమ చేశారన్నారు. కానీ రెండవ విడత గ్యాస్ తీసుకున్న రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందని పి సి సి సభ్యులు రుద్రరాజు గోపాల కృష్ణ రాజు విమర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని చెప్పి మొదట విడత సిలిండర్ తీసుకున్న వారికి రూ 822.38 పైసలు అకౌంట్ కు జమ చేశారని ఆయన అన్నారు. కానీ రెండవ విడత గ్యాస్ తీసుకున్న వారికి సుమారు రెండు నెలలు అయినా ఇప్పటివరకు సబ్సిడీ పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే సబ్సిడీ రూ 10.62 పైసలు యధావిధిగా పడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత ఇచ్చే సబ్సిడీ కి నిధులు వెంటనే మంజూరు చేసి మహిళా గ్యాస్ వినియోగదారులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున గోపాలకృష్ణరాజు డిమాండ్ చేసినారు. రెండు నెలలు అయినా ఇప్పటివరకు సబ్సిడీ పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే సబ్సిడీ రూ 10.62 పైసలు యధావిధిగా పడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత ఇచ్చే సబ్సిడీ కి నిధులు వెంటనే మంజూరు చేసి మహిళా గ్యాస్ వినియోగదారులను ఆదుకోవాలని గోపాలకృష్ణరాజు డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులు బదిలీల ఖాళీ లపై వర్క్ షాపు

ప్రజాభూమి అమలాపురం

త్వరలో జరగనున్న ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలల్లో ఏర్పడే ఖాళీ పోస్టులపై వెరిఫికేషన్ నిమిత్తం ఒక రోజు వర్క్షాపు మంగళవారం నిర్వహించారు. అమలాపురం మండలం సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్షాపులో పాఠశాలల్లో క్యాడర్ స్ట్రెంగ్త్, క్లియర్ వేకెన్సీలు, రీఅపోర్షన్ వేకెన్సీలు, 5/8 సంవత్సరాల ఖాళీలు, స్టడీ లీవ్స్, మిగులు ఉపాధ్యాయుల వివరాలను ఎంఈవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి సేకరించారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐటీ సిబ్బంది హాజరయ్యారు. పని చేస్తున్నావారి వివరాలు ఖాళీలు క్లియర్ వేకెన్సీల కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని డీఈవో సలీం బాషా సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మీ, ఉప విద్యాశాఖాధికారులు జి.సూర్యప్రకాశరావు, పి.రామలక్ష్మణమూర్తి, డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టరు (సర్వీసెస్) పి.నాగేశ్వరరావు, ఐటీ సిబ్బంది, సమగ్ర



శిక్షా సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు, డాక్టర్ ఎంఏకే భీమారావు, డీఎస్వో జీవీఎస్ సుబ్రహ్మణ్యం అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేకూరుస్తా ఎంపి గంటి హరీష్ మాధురి



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమజిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయే రైతులను ప్రజలందరిని ఆదుకోవడం జరుగుతుందని అమలాపురం ఎంపీ గంటి హరీశ్ మాదుర్ అన్నారు. మహిపాల చెరువు గ్రామ పరిధిలో ఓ ఫంక్షన్ హల్‌లో అయినవిల్లి, అమలాపురం రూరల్ మండలాలకు సంబంధించిన భూములు కోల్పోతున్న రైతులు నివాస గృహాలు నష్టపోయో గృహ యజమానులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అధికారులు తో కలసి ఎం.పి.హరీష్ పాల్గొన్నారు. రైతులు,ప్రజలు అభిప్రాయాలు ను సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో విజయాన్ని అందించారని వారి ఆకాంక్షలు, ఎన్నికల ముందర ఇచ్చిన హామీలు అమలుకు కట్టుబడి ఉంటానన్నారు..తన తండ్రి స్వర్గీయజి ఎం సి బాలయోగిపై నమ్మకంతో రైల్వే లైన్ నిర్మాణానికి భూములిచ్చిన అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.పలువురు రైతులు మాట్లాడుతూ తమ భూములన్నీ సారవంతమైన భూములని పలురకాల పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, బహిరంగ మార్కెట్లో లక్షల్లో పలికే భూములకు వేలల్లో పరిహారం ఇస్తామంటే ఎలా అని,తగిన రీతిలో పరిహారం అందించాలని ఎకరం పొలంలో 90 సెంట్లు అవసరం అని తీసుకుంటే మిగిలిన 10 సెంట్లులలో ఎం పండించుకోగలమని దీనిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.. అలాగే నివాస గృహాలు కోల్పోతున్న వారికి ఇల్ల స్థలాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి పూర్తి పరిహారం అందించాలని కోరారు.. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు ఎంపి హరీష్ మాధురిని కొనియాడారు.

## వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాభూమి అమలాపురం





మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరత ఎంతైనా ఉందని వైసిపి ప్రభుత్వం క్రీడలకు గతంలో ఎంతో ప్రాధాన్యతనిచ్చిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అమలాపురం సమీపంలోని ముక్కామలలో వైయస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌జగ్గిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు ఉత్తేజంగా జీవనం సాగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు. అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ పినిపే శ్రీకాంత్. ఎంపీపీ దొమ్మేటి ఉమా మహేశ్వరరావు. జడ్పిటిసి బూడిద వరలక్ష్మి. వైసిపి పార్టీ మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్.పీకే రావు. వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు. కుడుపూడి భరత భూషణ్. నాయకులు ఉందుర్తి నాగబాబు. వాసంశెట్టి తాతాజీ. మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి సత్య మోహన్ కోటబాబు మట్టపర్తి హరి కుడుపూడి శాంతిభూషణం గౌతమ్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ త్రినాధ్ రావుకి మోడరన్ ఆత్మీయ సత్కారం

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఎం. త్రినాద్ రావు మోడరన్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఆరవ సెమిస్టరు వైవో పరీక్షలకు ఎగ్జామినర్ గా వచ్చారు. ఈ నేపద్యంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న ప్రొఫెసర్ త్రినాధ్ రావు మోడరన్ విద్యాసంస్థలకు ఎగ్జామినర్ గా హాజరు కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి. వెంకటేశ్వర్లు, సి. హెచ్. రాజేష్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో –ఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దేశానికి, ప్రధానికి భగవంతుని ఆశీస్సులు, దైవ బలం ఉండాలని కోరుకుంటూ...

### ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధంలో సైనికులకు దేవుని ఆశీస్సులు ఉండా లి రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆధ్వర్యంలో సప్త షణ్ముఖ క్షేత్రాల దర్శనం చేసిన కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధంలో మన సైనికులకు మరియు దేశానికి నాయకత్వం వహిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారికి భగవంతుని ఆశీస్సులు, దైవబలం మెండుగా ఉండాలని కోరుకుంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు షష్ట షణ్ముఖ క్షేత్రాల దర్శనంలో భాగంగా బిక్కవోలులోని శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం కోసం బస్సులో బయలుదేరిన మంత్రి కందుల దుర్గేష్ మరియు తూర్పుగోదావరి జిల్లా ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## రుతుపవనాలు రాకముందే డ్రైనేజి మరమ్మతులు చేపట్టాలి : జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్థిరీక రించబడిన పూర్తి ఆయ కట్టుకు ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా సాగు నీరు అందించేదుకు రుతుపవనాలు రాకముందే డ్రైనేజీ పంటకాలువల మరమ్మతులు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా %శీ%తి ఆదేశించారు. మంగ ళ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జలవనరులు డ్రైనేజీ విభాగపు ఇంజ నీర్లు గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ రుతుపవనాలు వచ్చే లోపు జలవనరులు, విపత్తు నిర్వహణ స్పంద న సంస్థ, నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖలు మంజూరు చేసిన నిధులతో మర మ్మత్తు పూడికతీత పనులను వెంటనే చేపట్టాలన్నారు. సెంట్రల్ డెల్టా తూర్పు డెల్టా ప్రాంతాలలో పురోగతి ఉన్న పనులు మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్న పనులపై సమీక్షిం చారు. డ్రైనేజీల పూడి కతీత లను సమగ్రంగా చేపట్టి పండిన పంటలు ముంపు బారిన పడకుండా సవ్యంగా మురుగునీరు దిగువకు పారేలా వివిధ డ్రైనేజీ లలో పూడిక పోయిన పూడిక తీత పనులు వేగవంతం చేసి జూన్ మొదటి వారానికి పూర్తి చేయాలని ఆదేశించారు . నీటిపారు దల కాలువలు ఇతర నీటి వనరుల నుండి పేరుకుపోయిన మట్టి, ఇసుక ఇతర అవక్షేపాలను తొలగించే ప్రక్రియ ను వేగవంతం చేయాలన్నారు. పూడిక తొలగించ డం నీటి ప్రవాహం మెరుగుపడి చిట్ట చివరి ఆయకట్టుకు సులభ తరంగా సాగునీరు పారి సస్యశ్యామలంగా పంటలు పండుతాయన్నారు. రూ. 10 లక్షలు లోపు పనులను నామినేషన్ పద్ధతిన రూ 10 లక్షలు దాటిన పనులను టెండర్ ప్రాతిపదికన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు.కాలువల పూడికతీత ద్వారా నీటి సామర్థ్యాలను పెంచుతూ సజావుగా నీరు ప్రవహిం చేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు నీటి నిల్వ సామర్థ్యాలను పెంచే దిశగా చెరువులను పూడికతీత చేపట్టి గరిష్ట స్థాయిలో నీటి నిల్వలు చేయాలన్నారు ఎఇఇల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు ప్రారం భమయ్యేలా చొరవ చూపాలని, ఇఇలు, డిఇఇలు సమన్వయం చేసు కొని రుతుపవనాలు రాకముందే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ ఆశించిన ప్రగతిని సాధించాలన్నా రు. శిధిలావస్థకు చేరిన లాకులు మరమ్మత్తులను నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా నిధులు కోరుతూ డెల్టా ఆయకట్టు రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీర్లు మెలకువలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, గోదావరి హెడ్ వర్క్స్ ఈ కాశి విశ్వేశ్వరరావు, జ లవనర్ల శాఖ సెంట్రల్ డివిజన్ ఈ ఈ బి శ్రీనివాసరావు, డ్రైనేజీ విభాగం ఈ ఈ ఎం వివి కిషోర్, డిఈలు ఏఈలు పాల్గొన్నారు.

## మానవత్వ విలువలతో నర్సులు పనిచేస్తారు: డాక్టర్ చప్పిడి



ప్రజాభూమి,రామచంద్రపురం.

విధినిర్వహణలో నర్సులు మానవత్వ విలువలతో పనిచేస్తారని వారిని రోగులు ప్రేమతో దైవత్వంతో చూడాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ మనకు నర్సులు దైవ సమానులు అని చెప్పారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ పెంకే గోవిందరాజులు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఎప్పుడు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుందని భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ అల్లె వనము శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్లు మనకు వైద్యం చేస్తే నర్సులు వైద్య సహాయకులుగా ఉండి రోగులకు ఎంతో ఆప్యాయంగా రోజంతా సేవలు చేస్తారని డాక్టర్ ఇచ్చిన సూచనలన్నీ దగ్గరుండి నర్సులు చూసుకుంటారని అటువంటి నర్సులను గౌరవించడం మన బాధ్యత అని చెప్పారు. నర్సులు కృష్ణవేణి నాగదేవి సరళ శ్రీమతి కృష్ణవేణి నూకరత్నం లను సత్కరించారు .ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు కోశాధికారి కొత్త శ్రీరాములు జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పింకీ శివ కుమార్ కోశాధికారి కిరణ్ కుమార్ జి ఏ ఆర్ లక్ష్మీ నాగేంద్ర టీ వీరభద్రరావు ప్రసాద్ శ్రీను భవాని నాగమణి సరళ అనుష ఉపేంద్ర తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## రైతుల ధాన్యం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మద్దతు ధర కల్పించాం

### తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రైతుల నుంచి మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మద్దతు ధర కల్పించే క్రమంలో కొనుగోళ్లు ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కొవ్వూరు డివిజన్ పరిధిలో ఉన్న మిల్లర్ల ప్రతినిధులతో ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రబీ సీజన్లో జిల్లాకి నిర్దేశించిన 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ విషయంలో అత్యంత ఉదారత తో వ్యవహరిస్తూ 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాలని నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా మండల పరిధిలో ధాన్యం కొనుగోలు చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. రైతుల నుంచి మిల్లర్లు నేరుగా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో విధిగా బి రిజిస్టర్ లో సంబంధిత లావాదేవీల వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వొచ్చిన ధాన్యం వివరాలు ఏ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. రైతులని ఎటువంటి ఇబ్బందులకు గురి చెయ్యకుండా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి సీజన్ లో రైతుల నుంచి మిల్లర్లు నేరుగా కొనుగోలు చెయ్యడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఏ ఎస్ వో ఎమ్. నాగమల్లేశ్వర రావు, తహసిల్దార్ దుర్గా ప్రసాద్, కొవ్వూరు డివిజన్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సుంకరవల్లి రమేష్ , ప్రతినిధులు సూరపనేని శివ రామకృష్ణ , ఎన్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుదాం...!పార్టీ బలోపేతానికి మరింత కృషి చేద్దాం.

### టిడిపి సీనియర్ నేతలు వాసంశెట్టి సత్యం, గన్ని కృష్ణ

ప్రజాభూమి,రామచంద్రపురం.





త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, పార్టీ నిర్మాణంలో కార్యకర్తలే ముఖ్య భూమిక అని, పార్టీ బలోపేతానికి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు మరింత కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలుకు పైగా నమోదు చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిందని, దీని వెనుక పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తో పాటు కార్యకర్తల కృషి వర్ణించలేనిది అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా యూనిట్, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు మరింత కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలకు తెలిసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జులు సమన్వయంతో ముందుకెళుతూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాలు, వార్డులు స్థాయి నుంచి ప్రజలతో మమేకమవుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. పార్టీ నిర్మాణంలో శ్రమిస్తున్న కార్యకర్తలకు ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ పై , ఆసత్యాలు, ఆభూత కల్పనలు మానుకోవాలి

### రాజమండ్రి అభివృద్ధికి ఐకాన్ భరత్

### అది చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు

### వంద కేసులు పెట్టినా బెదిరేది లేదు

### ప్రజల తరపున చేసే పోరాటానికి తోడుగా లీగల్ సెల్

### టిడిపి నాయకుల విమర్శలకు వైసీపీ లీగల్ సెల్ కౌంటర్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మాజీ ఎంపి భరత్ రామ్ గత ఐదు సంవత్సరాల్లో రాజమండ్రి నగరాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన పది నెలలుగా నగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వైసిపి లీగల్ సెల్ నాయకులు విమర్శించారు. దాంతో ఎమ్మెల్యే అనుచరులు అసత్యాలతో ,అభూత కల్పన లతో నగర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. త్వరలోనే భరత్ రామ్ జైలుకెళ్ళిపోతున్నారహో అని చెప్పిన బీసీ నాయకులు వారం తిరక్కముందే డిఎస్పీ దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేసారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం మీడియా సమావేశంలో వైసిపి నాయకుడు కానుబోయిన సాగర్, వైసీపీ లీగల్ సెల్ రీజనల్ కో ఆర్డినేటర్ షేక్ హసన్, ఎం ఎ ఏ భాషా,రామలింగారెడ్డి, సురేష్, నాయకులు మార్తి నాగేశ్వరరావు, నందం స్వామి, గారా చంటి, రేగుల శ్రీధర్, ఖాన్ తదితరులు మాట్లాడారు.

భరత్ పై ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో వాస్తవాలు లేవని, అన్ని అసత్యాలు ఉన్నాయని వైసిపి లీగల్ సెల్ నాయకులు పేర్కొన్నారు ప్రభుత్వం మీ చేతుల్లో ఉన్నప్పుడు హైకోర్టు జడ్జి చేత నైనా సరే విచారణ చేయించవచ్చని, ఎదుర్కొనడానికి భరత్ ఎప్పుడూ సిద్ధమేనని వారు ప్రకటించారు. ఎన్ని కేసులైనా పెట్టుకోండి, ఏ విచారణకైనా సిద్ధమని భరత్ ఇప్పటికే ప్రకటించారని వారు గుర్తుచేసారు. గత ప్రభుత్వంలో భరత్ ఎలాంటి సీఎంఆర్ఎఫ్ నిధులు ఇవ్వలేదని తెలుగుదేశం నాయకులు అసత్య ప్రచారం చేయడం దారుణమన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం తెచ్చారా లేదా అనేది సమాచార హక్కు చట్టం ద్వారా మీరు తెలుసుకోవచ్చని, లేదంటే తామే సదరు చట్టం ద్వారా వాస్తవాలు బయట పెడతామని వారు ప్రకటించారు. లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని గ్రహించాలని కానుబోయిన సాగర్ అన్నారు. ఒకపక్క ఆపరేషన్ సిందూర్ జరుగుతుంటే, కలసికట్టుగా ఉండాల్సిన సమయంలో ఇలా అబద్ధాలు ప్రచారం చేయడం శోచనీయమన్నారు.

హసన్ మాట్లాడుతూ స్పా సెంటర్ ల మీద విచారణ జరిపించాలని తాము కూడా ఎస్పీకి పిర్యాదు చేస్తామని, గతంలో ఎన్ని స్పా సెంటర్లు ఉన్నాయి, ఇప్పుడు కొత్తగా ఎన్ని వచ్చాయి, అవి ఎలా నడుస్తున్నాయో తేల్చాలని కోరతామన్నారు. స్పా సెంటర్ లో జరుగుతున్న తతంగంపై పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి భరత్ ప్రెస్ మీట్ పెట్టి, దీనిపై విచారణ చేయాలనీ కోరారని, అయితే దీన్ని అక్కసుగా తీసుకుని తిరిగి భరత్ పై పోలీసులకు పిర్యాదు చేయడం సమంజసమా అని ఆయన నిలదీశారు. రాజమండ్రి అంటే భరత్ రామ్, భరత్ రామ్ అంటే




రాజమండ్రి అనే విధంగా ఒక ఐకాన్ గా నిలిచారని హసన్ పేర్కొన్నారు. ఆయన చేసిన మంచిపనులు చూసి ఓర్వలేక, ప్రజల్లోకి వెళ్లలేక అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. బురదజల్లే కార్యక్రమాలు తగవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న ఇసుక, మద్యం వంటి అక్రమాల మీద మాట్లాడుతూనే ఉన్నారని, ప్రజల్లోకి వెళ్తూ, ప్రజలతో మమేకమై తిరుగుతూనే ఉన్నారని ఆయన గుర్తుచేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే సిటీ ఎమ్మెల్యే అనుచరులు ఇసుక అనకొండలా తినేశారని , కోటగుమ్మం సెంటర్ లో ధర్నా కూడా చేశామని హసన్ గుర్తుచేసారు. ఒకటి కాదు, వంద కంప్లైంట్స్ పెట్టినా భరత్ భయపడ బోరని ఆయన స్పష్టంచేసారు. ఎన్ని ఎఫ్ ఐ ఆర్ లు వేసినా ప్రజలకోసం పోరాడడానికి భరత్ సిద్ధమేనని, ఆయనకు లీగల్ సెల్ తోడుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఖండిస్తునానమన్నారు. ఏడాది ఎలాగో గడిచిపోయిందని, ఇకనైనా వచ్చే నాలుగేళ్లు నగరాభివృద్ధిపై ఆదిరెడ్డి దృష్టి పెట్టాలని లీగల్ సెల్ నాయకులు సూచించారు.

## చిరుధాన్యాల సాగు ఎంతో లాభసాటి పంటలపై అవగాహన



ప్రజాభూమి ఒంటిమిట్ట:

చిరుధాన్యాల సాగులో కీలక నిర్వహణ పద్ధతులు మరియు లాభదాయక ధరల కోసం విలువ జోడింపు శిక్షణ పై రైతులకు శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారుసిద్ధవటం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో మంగళవారం ఆచార్య వ్యవసాయ విద్యాలయ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో చిరు ధాన్యాలు కొర్రలు, జొన్న, సజ్జ, రాగి ఊదలు వంటి చిరుధాన్యాలపై సాగులో కీలక నిర్వహణ పద్ధతులు లాభదాయక జల కోసం విలువ జోడింపు శిక్షణ పై రైతులకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలు సాగు చేయడం రైతుకు ఎంతో లాభసాటి దిగుబడి వస్తుందని చిరుధాన్యాలు అంత ర పంటలుగా మిశ్రమ పంటలుగా సాగు చేయవచ్చని రైతులకు సూచించారు శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు విస్తీర్ణం కొరకు కృషి చేస్తున్నామని రైతులు వరి పంట సాగు అనంతరం పంట మార్పిడి క్రింద చిరుధాన్యాల పంట సాగు చేయాలని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ సంచాలకులు ఏ నాగరాజు ఏవో రమేష్ రెడ్డి శాస్త్రవేత్తలు, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అంకయ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం
### పులివెందుల కాంగ్రెస్ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పులివెందుల సమన్వ య కర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నా రు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తు ప్రతి నెల అధికంగా కరెంటు బిల్లులను వేసి ప్రభుత్వం ప్రజల నుండి వసూలు చేస్తున్నదని చెప్పారు. రకరకాల పేర్లతో కరెంటు బిల్లుల్లో ఫీజులను వసూలు చేయడం దుర్మార్గమని చెప్పారు. ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలను పెంచడం జరిగిందని చెప్పారు. విద్యుత్ చార్జీలను చూస్తేనే ప్రజలకు షాక్ కొట్టు తున్నదని చెప్పారు. రకరకాల పేర్లతో వేస్తున్న విద్యుత్తు చార్జీలను తొలగించి ప్రజలకు ఆర్థిక భారం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఎక్కువగా కరెంటు భారం పడుతున్నదని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోఉండే వీధి వ్యాపారులను గుర్తించి సర్వే చేయుటకు పులివెం దుల మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనం లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారు లను సర్వే చేసి యాప్ నందు నమోదు చేయుటకు 13.5 20 25 తేదీ నుండి 18 5 20 25 వరకు సర్వే కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులు సర్వే కొరకు వచ్చు మున్సిపల్ సిబ్బందితో సహకరించి వారు కోరిన సమాచారము అందించి సహకరించా లన్నారు. మెప్మా సిబ్బందితో ప్లానింగ్ సెక్రటరీ వెల్ఫేర్ సెక్రటరీలతో ఆర్పి లతో కలిసి టీములు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు.ఈ కార్యక్ర మంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సి ఎం ఎం హరి, సి ఓ లు రామాంజనేయులు, నాగల క్ష్మి,వెల్ఫేర్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్స్ చట్టంపై బాలికలకు అవగాహన



ప్రజాభూమి, పులివెందుల

కిశోర బాలికల వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం నల్లపురెడ్డి పల్లె అంగన్వాడీ కేంద్రం లో సిడిపిఓ శ్రీలత ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వారి యొక్క హక్కుల గురించి ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలకు ఉన్న నాలుగు హక్కుల గురించి జీవించే హక్కు సంరక్షణ హక్కు వారికి కావలసినవి నిర్ణయాలు తీసుకునే హక్కు భావోద్వేగ,మానసిక,శారీరక వికాసం చెందే హక్కు వీటి గురించి కిశోర బాలికలకు వివరంగా విడమర్చి చెప్పారు. అలాగే అక్రమ రవాణా చైల్డ్ లేబర్ బానిసత్వం ,వెట్టి చాకిరి మొదలగు విషయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాబున్ని అంగన్వాడి కార్యకర్తలు విజయభారతి పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నల్లపురెడ్డి పల్లె వైయస్సార్ సర్కిల్ సమీపంలో అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘటన చోటు మంగళవారం చేసుకుంది. వివరాలకు వెళితేమంగళూరు నుండి ఐసిఎల్ కు ఎర్ర మట్టిని తీసుకెళ్తున్న 18 టైర్ల లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి అంబులెన్స్ లో వైద్య చికిత్సల కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని లారీ బోల్తా పడిన సంఘటన విషయాలపై విచారించారు.

## క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు
### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి- గెలుపొందిన క్రికెట్ జట్టుకు ట్రోఫీ అందజేత



ప్రజాభూమి, వేంపల్లె

క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు ఆయన ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్ పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న కుప్పాలపల్లి ప్రసాద్ టీమ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమాకుమార్, మహమ్మద్, దక్కారమేష్, మదక శ్రీను, బాలకృష్ణారెడ్డి, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

**కళ్యాణంలో పాల్గొన్న జనసేనపార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ అతికారి క్రిష్ణ, మాజీ ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు చంగల్ రాయుడు**





ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాజంపేట మండలం భువనగిరి పల్లె శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు ఈ కళ్యాణ మహోత్సవానికి రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ అతికారి క్రిష్ణ , మాజీ ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు చంగల్ రాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అతికారి వీరికి మర్యాద పూర్వకంగా ఆలయ సంప్రదాయాలతో శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్వామి వారి కళ్యాణ వేదికపై ఆశీన్నులై శ్రీ లక్ష్మీ నరసింహా స్వాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులతో పాటు తిలకించారు కళ్యాణ అనంతరం స్వామి వారి ముత్యాల తలంబ్రాలు, తీర్థప్రసాదాలు అందించిఅతికారి క్రిష్ణని ఆశీర్వదించారు. తర్వాత భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులను పలకరుస్తూ వారితో కూర్చొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఈరోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, ఆలయ కార్యనిర్వాహకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరటి రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50,000 ఇవ్వాలి

**అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లి, కొత్తపల్లి గ్రామాలలో సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షాలకు ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి పంటలను పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షు డు అనిల్ కుమార్ రెడ్డి లు మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు. అరటిదెబ్బతిన్న ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లి పంచాయతీలోని రైతు రామాంజనేయులు యాదవ్ మూడు ఎకరాల అరటి తోట పూర్తిగా దెబ్బతినింద ని దాదాపు అతను 3 లక్షల రూపాయలు ఖర్చు చేశారని వారన్నారు. అరటిపంట దెబ్బతిన్న రైతు రామాంజనేయులతో వారు మాట్లాడి పంటకు పెట్టుబడి ఎంత అయిందని వివరాలు కనుక్కున్నా రు. రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి ఇప్పటికి మూడోసారి ఇలా జరగడమని వారన్నా రు. హెక్టార్ కు 30,000 ఇస్తే రైతులకు సరిపోదని, ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఒక నెల ఉంటే రైతుల చేతికి పూర్తి పంట వచ్చే సమ యానికి ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవా లని అన్నారు. అనంతరం వారు చరవాణి ద్వారా తహశీల్దార్ తో మాట్లాడి దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ్, వినయ్, సాయి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీ బోర్డ్ ఆస్తుల సంరక్షణ కోసం కలిసి పోరాడుదాం

**నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిరసన ఉద్యమాలు చేపడతాం**

**రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాపాడుకునే బాధ్యత అందరిది**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో వక్ఫ్ పరిరక్షణ జేఏసీ ఏర్పాటుకు రౌండ్ టేబుల్ సమావే శం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ పెద్దలు, క్రిస్టియన్ మైనారిటీ మత పెద్దలు,బడుగు బలహీన వర్గాల సంఘ నాయకులు సమావేశం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల కాలంలో ఇనాముగా ఇచ్చిన మతపరమైన ఆస్తులు ప్రళయం వరకు సంబంధిత మతపరమైన శాఖల ఆధీనంలో పరిరక్షించబడాలి అని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ ఆస్తుల సంరక్షణ వక్ఫ్ బోర్డ్ పరిధి లో ఇప్పటి వరకుపర్యవేక్షించబడుతున్నాయి. అయితే బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను పెంచుతూ రెచ్చగొట్టే పనులు చేస్తూ ప్రాథమిక హక్కులను హరిస్తూ నల్ల చట్టాలను అమలు చేస్తున్న ధోరణి ప్రజాస్వామ్య దేశంలో ఐక్యత భావాలను హరిస్తున్నదని పేర్కొ న్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ ఆస్తులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకు రావడానికి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టింది దీని ద్వారా లక్షల కోట్లు విలువచేసే ఆస్తులను స్వాధీనపరుచు కొని నెమ్మదిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న కార్పొరేట్ రంగానికి ముట్టచెప్పడం ఖాయమని అన్నారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు ఆస్తులు తర్వాత చర్చికి సంబంధించిన ఆస్తులు ఆ తర్వాత దేవాదాయ శాఖకు సంబంధించిన మాన్యాలను కూడా బిజెపి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకెళ్లే దిశలో ఆలోచన విధానం ఉందని వారు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన రాజ్యాంగంలో నీ ప్రాథమిక హక్కులను హరించే విధంగా బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను ఏర్పాటు చేసి బిల్లులను ప్రవేశపెట్టుతుంటే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో లేరని భారీ ఎత్తున ఉద్యమాలు, ర్యాలీలు, సమావేశాల ద్వారా తమ నిరసన వ్యక్తపరుస్తూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల గుండెల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ మైనా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఐక్యత భావాలను పెంచే విధంగా ఉండాలి తప్ప విభజించు పాలించు అన్న ధోరణిలో ఉండకూడదు తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఇషాక్ మౌలానా, జిల్లా జేఏసీ నాయకులు హుసేన్ బాషా (బాబు), మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్ రెడ్డి,అఖిలపక్ష సంఘ నాయకులు వెంకటరమణ, సిపిఎం గఫూర్, చర్చ్ పాస్టర్స్ మృత్యుంజయుడు, ఆనంద్ రావు, రైతు కవి కొండారెడ్డి, బడుగు బలహీన వర్గాల నాయకులు, ముస్లిం మత పెద్దలు మసీదు ముత్తవలీలు ధర్మపండితులు అబ్దుల్లా మౌలాన,నూరుల్లాహ్ షబ్బీర్ ఖయుం, ఖాదర్ బాషా, షఫీ, జిలాన్, నూర్ భాషా సంఘ నాయకు లు ఓ. రసూల్, బాబు, సర్వలి, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికు లు సురక్షితంగా చేరుకోవాలని ప్రార్థనలు



ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ నుండి 395 మంది ముస్లిం సోదరులు హజ్ యాత్రకు బెంగళూరు విమానాశ్రయం నుండి వెళ్లే సందర్భంగా ప్రభుత్వ మైనార్టీ సలహా దారులు గౌ షరీఫ్ ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హస్సన్ భాషా , రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్లు కలిసి మంగళవారం పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రయాణ సౌకర్యాలు వారి అల్పాహార విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించి మధ్యాహ్నం భోజన వసతి సందర్భంగా వారితో పాటు కలిసి అల్పాహారం కలిసి భుజించా రు. అనంతరంమక్కా యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులు అల్లాహ్ దీవెనలతో సురక్షితంగా మక్కా చేరాలని సలహా దారులు షరీఫ్ మత పెద్దలు హజ్ కమిటీ సభ్యులతో కలిసి హజ్ భవనం నందు ఉన్న మాజిద్ లో ప్రార్ధన చేసి ప్రయాణికులకు ప్రయాణంలో తినే తినుబండరాలను పంపిణి చేసారు. అనంతరం బెంగళూర్ హజ్ భవనం నుండి బెంగళూరు ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్ళు బస్సు లను సాయంత్రం వేల 6 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు .

## ప్రతి రైతు పకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి: డీపీఎం.యస్.వి.ప్రవీణ్ కుమార్



ముద్దనూరు ప్రజా భూమి

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి మళ్లించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించాలని పకృతి వ్యవసాయము జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యస్.వి.ప్రవీణ్ కుమార్ మరియు అడిషనల్ డీపీఎం వసంత కుమారి పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి మా రెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీపీఎం యస్.వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు సహజ సిద్ద పద్ధతులను అనుసరించి పకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం పొందవచ్చును అన్నారు.భూమి పైన నివసిస్తున్న జీవ రాసులను కాపాడుకోవచ్చును అన్నారు.ప్రతి రైతు పకృతి వ్యవసాయం పైన మక్కువ పెంచుకోవాలి అన్నారు. అనంతరంఅడిషనల్ డిపియం వసంత కుమారి మాట్లాడుతూ రైతులు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయం పైన మొగ్గు చూపి పంటలు సాగు చేయాలి అన్నారు.కషాయాలు,తయారు చేసే విధానం గురించి తెలుసుకొని పంటల పైన పిచికారీ చేయాలి అన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయం వైపు దృష్టి మళ్లించాలి అన్నారు.మండలం పకృతి వ్యవసాయ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రామ సుధ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ఆచరిస్తున్న గ్రామాల్లో ఖరీఫ్ ప్రణాళిక సమావేశం నిర్వహించి గ్రామంలో ఉత్తమ పద్ధతులను అనుసరిస్తున్న రైతులను గుర్తించి వారిని సన్మానం చేయడం జరుగుతుంది అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో డివిజన్ మోడల్ మేకర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతి రైతుకు అందుబాటులో ఉంటూ పకృతి వ్యవసాయం గురించి తెలిపి పద్ధతులను ఆచరించే విధంగా రైతులను తీర్చిదిద్దుతామని తెలిపారు.తదుపరి ఉత్తమ రైతులు టి.బాల నర్సింహులు టి.ఈశ్వరయ్య రైతులను డీపీఎం,మరియు అధికారులు కలసి ఘనంగా దుశ్శాలువ పూల మాలలు వేసి సన్మానం చేశారు.తదుపరి బడుగు వారి పల్లె లోని రైతు మహేష్ గారి నేరేడు పంట, ఇతర పండ్ల మొక్కల ఉన్న ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు రామలింగేశ్వర నాయుడు యంగ్ ప్రొఫెషనల్ భరత్ పాటిల్,ఎపియం అపర్ణ దేవి, యూనిట్ ఇంచార్జ్ ముని భూపాల్,ఐసీఆర్పీలు,యన్.యఫ్.ఐ, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఆదిత్య బిర్లాకు ఎంపిక అయిన మహిళలు

ప్రజా భూమి తొండూరు

మండల కేంద్రమైన తొండూరులో మంగళవారము ఆదిత్య బిర్లా కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో 25 మంది సెలెక్ట్ అయినట్లు ఆదిత్య బిర్లా హెచ్ఆర్. కిరణ్ తెలిపారు. వెలుగు కార్యాలయంలో ఏపిఎం వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఇంటర్వ్యూలలో మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు కుట్టు శిక్షణ లో ఆదిత్య బిర్లా కంపెనీ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

## పాకాల లోని గంగమ్మ (శ్రీ సత్యమ్మ) తల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజా భూమి, చంద్రగిరి: నియోజకవర్గం పరిధిలోని, పాకాల గంగజాతర సందర్భంగా శ్రీ సత్యమ్మ తల్లికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేని మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు, కొంగుబంగారంగా వెలసిన శ్రీసత్యమ్మ తల్లికి పట్టువస్త్రలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానికకూటమి నాయకులు, ప్రజలు, భక్తులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## తోక గుట్ట గంగమ్మకు పొంగళ్ళు, అంబళ్ళు తో మ్రొక్కు లు తీర్చుకున్న మహిళలు



ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం లోని గ్రామాలలో మంగళ వారం తిరుపతి గంగమ్మ జాతర పురస్కరించుకొని ఉదయం గ్రామంలో గంగమ్మకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు తీసిన అంబిలి ని అమ్మవారి ముందుపెట్టిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అందించారు. అందుభాగంగా గంగిరెడ్డిపల్లి పంచాయతీ తోకగుట్ట ఇండ్లు గ్రామస్తులు ఊరి పొలిమేరల్లో తోక గుట్ట గంగమ్మకు పొంగళ్ళు పెట్టి అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది తిరుపతి గంగమ్మ జాతరను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అదే రోజున మా గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అమ్మ గంగమ్మ చల్లని దీవెనలతో మంచి వర్షాలు పడి పాడి పంటలతో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సుభిక్షంగా ఉండాలని గంగమ్మను ప్రార్థించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అబ్బూరి దేవరాజులు నాయుడు, సింగ్ గరుడాద్రి నాయుడు,మచ్చా హరిబాబు,మచ్చా మోహన్ బాబు,సిద్ధయ్య, రాజశేఖర్, వంశీ బాల, సతీష్, మహేష్,మనోహర్, వనజాక్షి, గీత ,సునీత ,లత,కోటమ్మ, మునెమ్మ,వెంకటేష్, మనోహర్ నాడార్, వీరభద్రం మహిళలు పాల్గొన్నారు

## వేపాకు అలంకరణలో శ్రీ మిట్ట గంగమ్మ..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి శ్రీమిట్ట గంగమ్మఆలయములో గంగ జాతర సందర్భంగా మంగళవారం ఉదయం, అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గావించి,పట్టువస్త్రములు, బంగారు ఆభరణములు,సువాసనలు గొలిపే పుష్పాలతో అలంకరించి,కుంకుమార్చన నిర్వహించి,ధూప దీప నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.వీరికి ఆలయచైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ అర్చకులు సుబ్బు స్వామితీర్థ ప్రసాదాలుపంపిణీ చేశారు.

## సిబిఎస్ఈ ఇంటర్ ఫలితాల్లో సువర్ణ భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్






కేంద్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన సి బి ఎస్ సి సీనియర్ సెకండరీ-2025 ఫలితాల్లో సువర్ణ భారతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల అధ్యక్షులు నీలకంఠరెడ్డి, ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి లు పేర్కొన్నారు. ఫలితాలపై వారు మాట్లాడుతూ, ఎంపిసీలో అభివర్మ 444/500, బైపిసిలో రూపా 417/500 మార్కులను సాధించారన్నారు. వీరితో మిగిలిన విద్యార్థులు సైతం ప్రథమ శ్రేణి మార్కులను సాధించారన్నారు. ఇంటర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం తరహాలోనే ఈ సంవత్సరం సైతం సత్తా చాటి కళాశాల ప్రతిష్టలను నలుదిశలా చాటారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వీరితో పాటు కళాశాల డైరెక్టర్ ప్రజిత్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ధృవ పత్రాలను స్వీకరించాలి

### కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి,బొక్కా ప్రసాద్

ప్రజా భూమి కొత్తపేట



ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. చాలాకాలం నుండి ఎదురుచూస్తున్న పేద మధ్యతరగతి ప్రజానీకానికి కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 6 రకాల రేషన్ కార్డుల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్రక్రియను గ్రామ సచివాలయంలో మాత్రమే కాకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం పై కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో, వివాహితులుగా నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే దంపతుల నుండి వివాహ ధృవీకరణ పత్రం (మ్యారేజ్ సర్టిఫికెట్ ) కోరుతున్నారు. దీంతో వివాహ ధృవీకరణ పత్రం లేని అనేక మంది దంపతులు రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల మ్యారేజ్ సర్టిఫికెట్ లేని వారు సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి పొందవలసి ఉంటుంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ఆన్లైన్ బ్రోకర్ మాఫియా రెచ్చిపోతుంది. లేట్ రిజిస్ట్రేషన్ మ్యారేజ్ సర్టిఫికెట్ కొరకు అమాయకులను టార్గెట్ చేసి 4 వేల నుండి 6 వేల రూపాయలు పైబడి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం, వివాహ ధృవీకరణ పత్రం లేని దంపతులు రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యామ్నాయ పత్రాలు లేకపోవడం వల్ల, వారు ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందడంలో ఆటంకాలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వివాహ ధృవీకరణ పత్రం లేని దంపతులకు ఇతర ధృవీకరణ పత్రాలను (ఉదాహరణకు వెడ్డింగ్ కార్డ్, నోటరీ, మ్యారేజ్ డిక్లరేషన్ ఫారం లేదా విఆర్వో లేదా తహసీల్దార్ ద్వారా పొందిన ఇతర గుర్తింపు పత్రాలను) ఆధారంగా రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, వివాహ ధృవీకరణ పత్రం లేని దంపతులకు రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలని, తద్వారా పేద ,మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ - అమరవీరులకు నివాళులు

ప్రజా భూమి పోరుమామిళ్ల :





ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ మరియుభారత్ - పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో అమరులైన భారత్ వీర జవాన్లకు నివాళులు అర్పించడం జరిగింది. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్లలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండు వరకు శాంతియుత ర్యాలీని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎనమల సుధాకర్ నాయుడు జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుండి కాలినడకన ఆర్టీసీ బస్టాండ్ వరకు దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ అధికారులు జవాన్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, డాక్టర్స్, సత్య సాయి ధ్యాన మండలి, ఆర్యవైశ్య సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పెన్షనర్స్ అసోషియేషన్, అంగన్వాడీ అధికారులు మరియు సిబ్బంది, పురప్రముఖులు, ప్రజలు దేశభక్తితో పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన ఇద్దరి వీర నారీమణులకు నీరాజనాలు పలికారు. అనంతరం దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు.

## ప్రకృతి ఒడిగా నన్నయను తీర్చిదిద్దుతాం: వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్ది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.వి. శివరామ ప్రసాద్, డీన్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఆచార్య బి. జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి అరుదైన మొక్కలను నాటాలని, బొటనికల్ గార్డెన్ ను అభివృద్ధి చేయాలని పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో వృక్షాలు పెంచడం ద్వారా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం లభిస్తుందన్నారు. ఆ వృక్షాలు పక్షులకు ఆశ్రయమవుతాయని, మనకు నీడను అవసరమైన ఆక్సిజన్ ను అందిస్తాయని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణం అంతా రాతి నేల అని విస్తారమైన వేడితో ఉంటుందని, కాబట్టి ఈ ప్రాంతంలో విస్తారమైన మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయాన్ని అరుదైన మొక్కలు, చెట్లతో జీవవైవిధ్యానికి నెలవుగా, ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్.వి. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ వీసీ ఆహ్వానం మేరకు విశ్వవిద్యాలయాన్ని పరిశీలించామని, అటవీశాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అరుదైన మొక్కలతో బొటనికల్ గార్డెన్ ను ఏర్పాటు చేస్తామని, బోటనీ విద్యార్థులకు విద్య, పరిశోధనకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి ఏ ఏ ప్రాంగణంలో మొక్కలు అవసరమో గుర్తించి వాటి స్థానంలో మొక్కలు వేస్తామన్నారు. వీసీ సూచన మేరకు వర్షకాలం నాటికి విశ్వవిద్యాలయం ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు.

## భూముల పరాయీకరణ , పనుల పురోగతి వివరాల పై కలెక్టర్ సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





కంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల , భూ సేకరణ ప్రక్రియ పురోగతి పై సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విమానాశ్రయ , దక్షిణ మధ్య రైల్వే , జాతీయ , రాష్ట్ర రహదారులు, పురపాలక, బిసి సంక్షేమ శాఖల పరాయికరణ భూముల అంశంపై రెవిన్యూ, సమన్వయ శాఖల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివృద్ధి, సంక్షేమ, భవనాల , ఇతర నిర్మాణాల కు చెందిన 27 భూ సంబంధ అలీనేషన్ ప్రక్రియ, ప్రస్తుత యదార్ధ స్థితి పై ప్రాజెక్ట్ వారీగా సమీక్షించడం జరిగిందని తెలిపారు. భూముల పరాయీకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు, అందుకు అనుగుణంగా తగిన అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఆయా భూముల పరాయీకరణ కి చెంది కొవ్వూరు డివిజన్ లో 14 , రాజమండ్రి డివిజన్ లో 13 ఉన్నాయని అధికారులు తెలియ చేశారు.

రాజానగరం పెద్దాపురం ఏ డీ బి రహదారి , దక్షిణ మధ్య రైల్వే కు చెందిన కాపవరం, జేగురుపాడు, మార్కొండాపాడు , నిడదవోలు , సింగవరం, శెట్టిపేటా , ఆర్ అండ్ బి కి చెందిన నిడదవోలు , కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో మురుగునీరు శుద్ధి కేంద్రం, గంగోలు, సాగిపాడు, దొండపూడి, కరగపాడు , పట్టిసీమ కొవ్వూరు జాతీయ రహదారి, బిసి సంక్షేమ భవనాలకు చెందిన భూ సేకరణ ప్రాజెక్ట్ ల పురోగతి పై శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాల్లో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కే ఆర్ సి సి ఎస్డీసీ / ఇన్చార్జి జిల్లా హౌసింగ్ అధికారి డి. భాస్కర్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక,ఎన్ హెచ్ డైరెక్టర్ డి సురేంద్రనాథ్, ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండ్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్సి బీవీ గిరి, ఆర్ డి సి సి ఈ ఈ వై రవీంద్ర , ఆర్ అండ్ బి - డిఈ జి రూప్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే ఈ ఈ కే . అశోక్ కుమార్, కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్ డి అలీ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్తో పేదలకు ఆరోగ్య భద్రత.....

**మంత్రి కార్యాలయంలో 23 మంది బాధితులకు 19 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ**

**కరెంటు షాక్ తో మృతి చెందిన వారికి ఐదు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన**

**మంత్రి కందుల దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



నిడదవోలులోని తన కార్యాలయంలో 23 మంది బాధితులకు రూ. 19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంగళవారం మంత్రి దుర్గేష్ లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన వారికి రూ.5 లక్షలు, మోర్త గ్రామంలో మరణించిన వారికి రూ.1.50 లక్షలు ప్రత్యేకంగా అందజేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇప్పటివరకు 91 మంది బాధితులకు రూ.1.16 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసామని ఆయన తెలిపారు. ఈ విధంగా

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన బాధిత లబ్ధిదారులు సీఎంఆర్ ఎఫ్తో పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ 23 మంది బాధితులకు రూ. 19,18, 415 ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 91 మంది బాధితులకు 1 కోటి 16 లక్షల 53 వేల 394 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన బాధిత కుటుంబాలకు సంబంధిత శాఖ ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రత్యేకంగా అందించడం జరిగిందని తెలిపారు. అంతేగాక నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామానికి చెందిన పశువులు కోల్పోయిన రైతులకు రూ.1.50 లక్షలు అందించామన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా త్వరితగతిన సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, మంత్రి కందుల దుర్గేష్ కి బాధిత లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి తగిన ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో పేద కుటుంబాల పాలిట సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద వర్గాలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 లక్షల వైద్య సాయం అందిస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్ వైద్యసేవ క్రింద రాష్ట్రంలో 730 ఆస్పత్రులను ఎంప్యానల్ చేశామని తద్వారా 3257 వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. పేదవర్గాల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేదలు సీఎంఆర్ఎఫ్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యసేవలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి దుర్గేష్ సూచించారు. మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారిలో నిడదవోలు మండలానికి చెందిన షావుకారు పూర్ణ(సమిశ్రగూడెం), ముప్పిడి గంగరాజు (సమిశ్రగూడెం), ఒలిపల్లి శ్రీనివాస్(వైఎస్సార్ కాలనీ), దార్లంక ప్రసాద్(వైఎస్సార్ కాలనీ), సంకు శేషామణి (పందలపర్రు), సాలి ఏసురాజు(తాళ్లపాలెం),కాకర్ల మోహన్(లింగంపల్లి), పంతుల నాగమణి(కోరుమామిడి), కట్టా కృష్ణ (సుబ్బరాజుపేట), సాలి నాగరాజు (పందలపర్రు), ఉసురుమర్తి నాగమణి(తిమ్మరాజుపాలెం), వడ్లపట్ల ఫణికుమార్ (కుమ్మరిపేట) (ఎల్ఓసీ) పెరవలి మండలానికి చెందిన అడ్డాల లక్ష్మీ (వెంకటరాయపురం), చొడపన్నేడి బలరాముడు(కాపవరం),బీమనాడి సుమిత్రశ్రీ లలితాంబిక(ఖండవల్లి), దోమదరి గంగారావు (తీపర్రు), చొడపన్నేడి దొరబాబు(ఉసులుమర్రు) ఉండ్రాజవరం మండలానికి చెందిన చిమ్మ సూర్య నారాయణ(చిలకపాడు), బొల్లాడ శివ కొండ(కర్రావారి సావరం), వడ్డి రత్నం(మోర్త), తాతారావు తిరుమల(చిలకపాడు), చౌదరి వెంకటకుమారస్వామి (చివటం) (ఎల్ఓసీ) మరియు బసవ పార్వతి, డి. శ్రీనివాసరావు, ఎల్ఓసీ అందుకున్న వారిలో అలవలపాటి హిమబిందు తదితరులు ఉన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677